



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 13 సెప్టెంబర్ 2025 18 పేజీలు


# త్వరలో అంగన్వాడీ పిల్లలకు అల్పాహారం






- చిన్నారుల్లో పోషకాహార లోపం నివారణే లక్ష్యం
- అల్పాహార పథకం ప్రారంభానికి ఆదేశాలు
- ప్రతి అంగన్వాడీలో దశలవారీగా అమలు
- పౌష్టికాహారంతో చిన్నారుల భవిష్యత్తు భద్రత

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం చిన్నారుల్లో పెరుగుతున్న పోషకాహారలోపంపై దృష్టి సారించింది. ఈ సమస్యను అధిగమించేందుకు అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం ప్రత్యేక అల్పాహార పథకం త్వరలో ప్రారంభం కానుంది.

2లో

## నిరుద్యోగుల నిరీక్షణ వృథా

- అవ్యవస్థలో ఇంటర్వ్యూలు - మెరిట్ లిస్ట్ లేకుండా ఎంపికలు
- కొంతమందికే ఫోన్ కాల్స్, మిగతావారికి నిరాశ
- రాత్రి 10 వరకు నిరీక్షించి ఖాళీ చేతులతో వెనుదిరిగిన అభ్యర్థులు
- వీడియో తీస్తే 'బయటికి పో' సిబ్బంది దురుసు ప్రవర్తనపై ఆగ్రహం
- అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల ఎంపికలో అవకతవకలు



2లో

సూర్య వేములవాడ






## మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్‌లోనూ ముమ్మరంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ అమ్మకాలను పరిశీలించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం (మిగతా 2లో)

# త్వరలో అంగన్వాడీ పిల్లలకు అల్పాహారం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

ఉదయం సమయాల్లో కూడా పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. చిన్నారుల్లో పెరుగుతున్న పోషకాహార లోపం సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మధ్యాహ్న భోజనం, సప్లిమెంటరీ పోషకాహారం అందించబడుతుండగా, త్వరలోనే వారికి ఉదయం అల్పాహారం కూడా అందించే పథకం అమలు కానుంది. శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ




నిర్ణయంపై ఇటీవల అధికారులతో చర్చించి, పథకం రూపకల్పనకు దిశానిర్దేశం చేశారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లల వయస్సు, అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆహార మెనూను రూపొందించనున్నట్లు సమాచారం. ఈ పథకం అమలులోకి వస్తే చిన్నారులు పాఠశాలకు వెళ్లే ముందే పౌష్టికాహారం పొందుతారు. దీనివల్ల వారి శారీరక వికాసం, మానసిక చురుకుదనం, చదువుపై దృష్టి మరింత మెరుగుపడుతుందని నిపుణులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఈ ప్రణాళికను దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పిల్లల ఆరోగ్య పరిస్థితుల మెరుగుదలనే ఈ పథకానికి ప్రధాన ఉద్దేశ్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# నిరుద్యోగుల నిరీక్షణ వృథా

**సూర్య వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత సముదాయాల కార్యాలయంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్న ఉద్యోగాల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలు నిరుద్యోగులలో తీవ్ర అసంతృప్తి రేకెత్తిస్తున్నాయి. పారదర్శకత లేకుండా జరిగిన ఈ ప్రక్రియపై అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**- మెరిట్ లిస్ట్ లేకుండానే ఇంటర్వ్యూ**

ఆగస్టు 24 నుండి 28 వరకు జిల్లా ఉపాధి కార్యాలయంలో అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించారు. అయితే అధికారిక ప్రకటన లేకుండానే కొంతమంది అభ్యర్థులకు ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా ఇంటర్వ్యూకు హాజరుకావాలని సమాచారం అందింది. అధికారిక వెబ్‌సైట్‌లో ఎలాంటి మెరిట్ లిస్ట్ లేకపోవడం, మిగతావారికి సమాచారం



అందకపోవడం పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**- రాత్రి 10 వరకు నిరీక్షణ వేదన**

సెప్టెంబర్ 11న సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ఇంటర్వ్యూలు పోస్టువారీగా సాగాయి. అయితే రాత్రి 10 గంటల వరకు వేచి ఉన్న కొందరిని తిరిగి మరల తేదీ ప్రకటిస్తామని పంపించారు. దీంతో దూరప్రాంతాల నుండి ఎన్నో ఆశలతో వచ్చిన నిరుద్యోగులు రాత్రివేళ బస్సులు లేని సమయంలో తిరిగి వెళ్లిపోవాల్సి రావడంతో తీవ్ర అసౌకర్యం కలిగింది. అంతేకాకుండా, గంటల తరబడి భోజనం చేయకుండానే నిరీక్షించి చివరికి ఇంటర్వ్యూ లేకుండానే వెనుదిరగాల్సి రావడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**- సిబ్బంది దురుసు ప్రవర్తనపై ఆగ్రహం**

ఇంటర్వ్యూ కేంద్రంలో పరిస్థితులను వీడియో తీస్తున్న అభ్యర్థులపై అక్కడ విధుల్లో ఉన్న క్రింది స్థాయి సిబ్బంది దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. "వీడియో ఎందుకు తీస్తున్నారు? బయటకు వెళ్లండి" అంటూ వారిని గట్టిగా హెచ్చరించిన సిబ్బంది ప్రవర్తనపై అభ్యర్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- పారదర్శకతపై ప్రశ్నలు**

పారదర్శకత లేకుండా, అధికారిక మెరిట్ లిస్ట్ ప్రకటించకుండా కొంతమందికే అవకాశమివ్వడం, మిగతావారిని నిరాశపరిచిన విధానం అభ్యర్థుల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది. ఉద్యోగం కోసం ఎన్నో కష్టాలు పడి వచ్చిన నిరుద్యోగులు అధికారుల నిర్లక్ష్యం, అవ్యవస్థపై మండిపడుతున్నారు.

# ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడి సేవలు

## - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య రామడుగు**

నిపుణులు తయారుచేసిన సిలబస్ తో, శిక్షణ పొందిన అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రైవేటుకు ధీటుగా బోధిస్తున్నారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండలం వెలిచాల గ్రామపంచాయతీ భవనంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందని అన్నారు. మహిళ తనతో పాటు తన పిల్లల పోషణ ఎలా ఉందో తెలుసుకోగలుగుతోందని అన్నారు. సృజనాత్మకతతో అంగన్వాడీ టీచర్లు విభిన్నమైన ఆట వస్తువులను తయారు చేసి



చిన్నారులకు మంచి అలవాట్లు, క్రమశిక్షణ నేర్పుతారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న విభిన్న కార్యక్రమాలతో ప్రైవేట్ పాఠశాలల నుంచి సైతం ప్రభుత్వ పాఠశాలలకు అడ్మిషన్లు వచ్చాయని, సుమారు 8 వేల అడ్మిషన్లు పెంచామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ షుగర్ వంటి అన్ని వ్యాధులకు పరీక్షలతో పాటు గోలీలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. నెల నెల మందులు వాడేవారు ఆరోగ్య సిబ్బందికి తెలియజేస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడిలో బోధనకు వినియోగించే ఆట వస్తువులు, ప్రీస్కూల్ కిట్లతో నిర్వహించిన ప్రీస్కూల్ మేళా ఆకట్టుకుంది. చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, తహసిల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి, సిడిపిఓ నర్సింగారాణి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధారాణి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కొత్తపల్లి మండలం ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాత సహకారంతో బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమే లా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందుతున్న సౌకర్యాలను, సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో రాణించి సొంత కాళ్లపై నిలబడాలని సూచించారు. పదిమందికి సాయం చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిం చారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎలాంటి సహకారమైనా అందిస్తామని, పట్టుదల తో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు అందజేసిన దాత మేడి నగేష్ ను అభినందించారు. పాఠశాలలకు పంపిణీ చేసిన గోడ గడియారాల్లో సూచించిన 12 అంశాలను తెలిపే విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ నరసింహారెడ్డి పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజి తరువాయి)

అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరఫున విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని, డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిడక్షన్ కిట్లు తెప్పించామని, అవసరానికి అనుగుణంగా మరిన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు రిజిస్టర్, అన్ని వార్డులు, మందుల గదిలో పరిశీలించారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో వారి సమస్యను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

# నకిలీ క్రిప్టో కరెన్సీ కేసులో మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ అరెస్ట్

**సూర్య కరీంనగర్**

క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని నమ్మబలికి ప్రజలను మోసం చేసిన ప్రధాన నిందితులలో ఒకరైన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ అరెస్ట్ జరిగింది. ఈ కేసు వివరాల్లోకి వెళితే, తీగలగుట్టపల్లికి చెందిన నున్సావత్ భాస్కర్ అనే వ్యక్తి సెప్టెంబర్ 11, 2025న కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోతిరాంపూర్ కు చెందిన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ తనకు పరిచయస్తుడని, అతను 'మెటా ఫండ్ క్రిప్టో' అనే స్కీమ్‌లో పెట్టుబడి పెట్టమని తనను ఆశ చూపించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ స్కీమ్‌లో రూ.50 లక్షలు పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని సతీష్ నమ్మబలికాడు. సతీష్ మాటలు నమ్మి, భాస్కర్ గత (2024)సంవత్సరం జూన్ నెలలో ?15 లక్షలను సతీష్‌కు ఇచ్చారు. అంతేకాకుండా, మరింత మందిని ఈ పథకంలో చేరిస్తే ఎక్కువ లాభాలు వస్తాయని సతీష్ చెప్పడంతో, భాస్కర్ తన పరిచయస్తులైన మరో 17 మందిని కూడా ఈ స్కీమ్‌లో చేర్చారు. ఆ 17 మంది ద్వారా గత (2024)సంవత్సరం జూన్ నెలలో సతీష్ మొత్తం రూ.1.20 కోట్లు వసూలు చేశాడు. ఈ మొత్తానికి మూడు నెలల్లో మూడింతలు లాభాలు ఇస్తానని వారికి హామీ ఇచ్చాడు. అయితే, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు తమ ఫిర్యాదులో తెలిపారు. సతీష్ ను అడిగినప్పుడు డబ్బులు ఇవ్వకుండా బెదిరించాడని బాధితులు ఆరోపించారు. దీనిపై కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, సీసీఎస్ సీఐ ప్రకాష్ గౌడ్, రూరల్ ఎస్ఐలు నరేష్, తిరుపతి, సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్ట్ చేశారు. సతీష్ వద్ద నుంచి ఒక ఐపాడ్, రెండు మొబైల్ ఫోన్లు, కొన్ని బ్యాంక్ అకౌంట్ వివరాలను స్వాధీనం చేసుకున్నారు. సతీష్‌ను కోర్టుకు, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి చెప్పారు. కేసును త్వరగా ఛేదించి నిందితుడిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



# ప్రజలకి ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేందుకు కృషి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- కుల, మహిళ సంఘ భవనాల నిర్మాణాలకు ప్రొసిడింగ్‌లు**

**సూర్య వేములవాడ**



ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలో 5 వార్డు మహాలక్ష్మి విధి,నాంపల్లి, బొజ్జపల్లిలో పలు కుల సంఘ, మహిళ సంఘా భవనాల నిర్మాణనికి స్పెషల్ డేవలెప్మెంట్ ఫండ్స్ నుండి మంజూరు కాబడిన ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. బొజ్జపల్లిలో మహిళ సంఘ భవనం, బతుకమ్మ తెప్ప, పెద్ద మ్మ తల్లి దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణనికి భూమి పూజ నిర్వహించారు.వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతూ ముందుకు పోతున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ ముందుకు పోతున్నామన్నారు.ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాల చేపట్టామని అన్నారు. ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వా నికి ప్రతీక బతుకమ్మ పండుగ అని, ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బొజ్జపల్లి బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఈ తెప్ప నిర్మాణం ముఖ్యమైన భాగంగా మారనుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజల,మహిళలల ఆవశ్యకతలను దృష్టిలో ఉంచుకొని బతుకమ్మ తెప్ప నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఈ నెల 13న శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్, న్యాయమూర్తి పీ. నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో ఉదయం 10.30 గంటల నుంచి జాతీయ లోక్ అదాలత్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కక్షిదారులు వారి యొక్క సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్, న్యాయమూర్తి పీ. నీరజ పిలుపు నిచ్చారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

**సూర్య బోయినపల్లి**

మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో ముకుంద అనిల్ తండ్రి మల్లయ్య 22 సం.రాలు. అతడు సంవత్సరం నుంచి ఒంటరిగా ఉంటూ,కిరాణా షాప్ నడుపుకుంటూ జీవిస్తున్నాడు. గత రెండు నెలల నుంచి ఆర్థిక ఇబ్బందులు ఒంటరితనం వల్ల మనస్థాపం చెంది శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇనుప పైపుకి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. మృతుని తల్లి ముకుంద రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునారు.

## మోడల్ స్కూల్లో డిజిటల్ వెలుగులు

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ మోడల్ స్కూల్లో డిజిటల్ క్లాసులను సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దృశ్యరూపంలో పాఠాలు బోధించడం వల్ల త్వరగా మరిచిపోరు.వీడియోల ద్వారా బోధిస్తుండటంతో ఆయా సబ్జెక్టులపై సమగ్ర అవగాహన కలుగుతుంది.అప్పటికప్పుడు డౌట్స్‌ను క్లారిఫై చేసుకునే అవకాశం ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## విద్య,ఉపాధి అవకాశాలు కోసం ఏచూరి ఆదర్శంగా పోరాడాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ అధ్యక్షులు జేఎన్ యు విద్యార్థి సీతారాం ఏచూరి సీతారాం ప్రధమ వర్ధంతిని జిల్లా కేంద్రంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం నేటి విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యను,విద్యరంగంలో ఫాసిస్ట్ పాలసీలను అమలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని వాటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు.రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు,విద్యలో అసమానతలు కోసం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమాలు కోనసాగించాలని అన్నారు.అదే విధంగా విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచి బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ,నాయకులు ముబారక్, సాయి,రషీద్,జశ్వంత్,నవీన్,నయీం,సాయి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఖేలో ఇండియా కబడ్డీ శిక్షణ కేంద్రంలో నూతన ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అజ్మీరా రాందాసు తెలిపారు. ఈనెల 12 నుంచి స్వీకరిస్తున్నట్లు,దరఖాస్తు దారులు 25 సంవత్సరాలలోపు వయస్సు గల బాలబాలికలు ఈ శిక్షణలో చేరవచ్చని చెప్పారు. కబడ్డీపై ఆసక్తి ఉన్న వారు మరింత సమాచారం కోసం ఖేలో ఇండియా కబడ్డీ కోచ్ ప్రశాంత్ యాదవ్ 9959556017ను సంప్రదించాలని సూచించారు.

## బాధిత కుటుంబాలకు పర్శ హన్మాండ్లు పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కుక్కునూరీ నర్సవ్వ, జోగు రాములు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పర్శ హన్మాండ్లు వెంట నాయకులు ఎలుక రాజు, డైరెక్టర్ అజీమ్, బట్టు ప్రవీణ్, జోగు రాజయ్య, నరసయ్య, రాజు,నారాయణ, రాజనర్సు,నరసింహులు సంతోష్ తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటిన రవాణా సిబ్బంది

**సూర్య తంగళ్లపల్లి**



బద్దెనపల్లి గ్రామంలో రవాణా శాఖ టెస్టులు, ఫిట్ నెస్ నిర్వహించే స్థలంలో వనమహోత్స వంలో భాగంగా 200 వందల వరకు పలు రకాల మొక్కలును జిల్లా రవాణా శాఖ అధికారులు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మన్,మోటార్ వాహనముల తనిఖీ అధికారి వంశీధర్, నూత నంగా విధులు నిర్వహించడానికి వచ్చిన ఎన్ఫోర్స్మెంట్ ట్రైనీ సహాయక మోటార్ వాహనముల తనిఖీ అధికారులు గ్రేగర్జాన్ రోనాల్డ్ఎడ,దండుగుల మనోజ్ కుమార్, జిల్లా రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ ప్రశాంత్,హోమ్ గార్డ్ ఎల్లయ్య పాలుగోన్నారు.

## ఫోటో ఎక్స్పోకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య బోయినిపల్లి**



మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఈనెల 19, 20, 21 తేదీలో జరుగుతున్న ఫోటో ఎక్స్పోకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం బోయినపల్లిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేముల చిరంజీవి, ఉపాధ్యక్షులు దూస రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాదుల్, దుంపటి శ్రీను, బిల్లా రవీందర్, బొజ్జ వెంకటేష్, దూస రాకేష్, కత్తెరపాక వేణు, అల్వాల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో లక్ష్మీనారాయణ.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని, జిల్లెల్ల ప్రభుత్వ పాఠశాలను,నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ,వంట గదిని పరిశీలించరు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ మెంబర్ అసరి బలరాజ్ యాదవ్, కందుకూరి మనోజ్ కుమార్ గౌడ్,గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు, కరోబర్ కిషన్, ఫీల్డ్ అసిస్టెంట్ బానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో మంచి దిగుబడి

**సూర్య,చందుర్తి**




ఐదు ఏళ్లుగా సేంద్రియ వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నా నని సేంద్రియ రైతు కర్ణాకర్ విద్యార్థులకు వివరించాడు. చందుర్తి మండలంలోని మూడపెల్లి గ్రామానికి చెందిన ఆదర్శ రైతు కర్ణాకర్ మహాత్మ జ్యోతిబాపూలే కరీంనగర్ వ్యవసాయ విద్యాలయం విద్యార్థులు రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు తన అనుభవాలను పంచుకుంటూ పంచగవ్య, బీజామృతం, నీమాస్త్రం, అగ్నాస్త్రం, వర్మీ కంపోస్టు ఎరువులను ఎలా తయారు చేయవచ్చన్న విషయాన్ని విద్యార్థులకు చూపించారు. కార్యక్రమంలో యూనివర్శిటీ విద్యార్థులు భాగ్యశ్రీ, నిఖిత, పూజశ్రీ, సాయి దీపిక, అనిత, అంజలి పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శనివారం 13 సెప్టెంబర్ 2025



## వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల టౌన్**

మాతా శిశు సంరక్షణ కేంద్రంలో హెల్త్ కేర్ ప్రొవైడర్లకు హెపటైటిస్ బి వాక్సినేషన్ ప్రోగ్రాం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ముందుగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, జనరల్ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి ఎమ్మెల్యే నీ స్వాగతించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో హెపటైటిస్ బి




వ్యాధి గురించి, లక్షణాల గురించి వివరించారు. హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చు అని ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే స్వయంగా కొంతమంది హెల్త్ కేర్ వర్కర్లకు వ్యాక్సినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, జనరల్ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్, ఆర్ఎంఓలు డాక్టర్ సుమన్, డాక్టర్ గీతిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చని పల్లెలే దేశ అభివృద్ధికి సూచిక

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పర్యటించారు. ముందుగా స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మండలానికి చెందిన 46 ముఖ్యమంత్రి



సహాయ నిధి 12,16,500/- విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందించారు, తరువాత కొడిమ్యాల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే SGF-అండర్-14 అండర్-17 క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు తరువాత దమ్మయ్యపేట గ్రామంలో వరదరాయ చెరువును పరిశీలించి త్వరతగతిన పనులు చేపడతామని తెలిపారు, అంగన్వాడీ నూతన బిల్డింగ్ భూమి పూజ చేసి ఒడ్డెర కులసంఘ భవనం ప్రారంభించారు. స్థానిక మహిళల కోరికమేరకు వెంటనే కలెక్టర్‌తో మాట్లాడి బతుకమ్మ తెప్ప నిర్మాణంతో పాటు హైమస్ లైట్లను పండగలోపు ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు రాబోవు రోజుల్లో దమ్మయ్యపేట గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గాలితో ఆరోగ్యకరమైన జీవితం

### - జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్

**సూర్య జగిత్యాల అర్బన్**

స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశం ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అర్చనతో కలిసి జిల్లా కార్యాలయంలో 6వ అంతర్జాతీయ స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల వలన, ఇంటి నుండి వెలువడే చెత్తను పంట వ్యర్థాలను కాల్చడం తదితర చర్యల ద్వారా కార్బన్ మోనాక్సైడ్ వంటి ఉద్గారాలు వెలువడడం ద్వారా వాయుకాలుష్యం ఏర్పడుతుంది. కలుషిత మైన గాలి దీర్ఘ కాలికంగా పీల్చుకోవడం ద్వారా ఊపిరితిత్తులపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని, ఆస్తమా, బ్రాంకైటిస్,



సిఓపిడి, శ్వాసకోశ వ్యాధులకు గురవుతారు. అసంక్రమిక వ్యాధులైన అధిక రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు, పక్షవాతం, క్యాన్సర్ తదితర వ్యాధులు కలుగుతాయి. మానసిక ఆరోగ్యంపై ముఖ్యంగా కుంగుబాటుకు గురవుతారు. కంటి, చర్మ సంబంధ మైన అలర్జీలకు గురవుతారు. మానవుని ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని, కావున వాయు కాలుష్యాన్ని నివారించాలని తెలిపారు. జగిత్యాల గురుకుల బాలికల విద్యాలయంలో విద్యార్థులకు ఎస్సై కాంపిటీషన్ పెట్టడం అందులో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. క్షేత్రస్థాయిలో విస్తృతమైన అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కులాసా గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కల్పించారు. వాయు కాలుష్యం నివారించడానికి ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలు పెంచడం, వ్యక్తిగత వాహనాలను తగ్గించి ప్రజా రవాణాను వినియోగించుకోవడం, విద్యుత్ వాహనాలను వినియోగించడం, సోలార్ ఎనర్జీని వినియోగించాలి అని డాక్టర్ అర్చన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి కోఆర్డినేటర్లు మురళీ, శ్యాంసుందర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడలిస్ట్ విద్యార్థికి ఘన సన్మానం

**సూర్య, రాయికల్**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత అని రాయికల్ మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగా రెడ్డి అన్నారు.



ఇటీవల ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని ఊట్నూరి జాహ్నవికి కరాటే కుంగఫూ బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్ సాధించినా సందర్భంగా, అలాగే వృత్తి నిబద్ధత తో పని చేస్తూ పాఠశాల సమర్థవంతంగా నడుపుచున్న పాఠశాల గెజిడెట్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశిశ్‌ను రాయికల్ మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, మాజీ ఎంపిటిసి కొమ్ము రాధ ఆదిరెడ్డి, కార్యదర్శి తోట రాజేష్‌లు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. జాహ్నవికి ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత ప్రదానం చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి పి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని, పాఠశాలలో మంచి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా య బృందం వున్నదని ఇది మన గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమని అన్నారు. సమాజంలో చదువుతోనే గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ నాయకులు రొట్టె శ్రీధర్, కనపర్తి శ్రీనివాస్, ఉపాధ్యాయులు మండలోజు శ్రీనివాస్, జియావుద్దీన్, ముజాహిద్, శ్రీలత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజగౌడ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా సమీకృత భవన సముదాయంలో శుక్రవారం నూతన భాద్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజగౌడ్ మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో జిల్లా అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యతగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

## SGF అండర్ 14 ఖో ఖో పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన శ్రీ సరస్వతి శిశు మందిరం విద్యార్థులు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణం లోని మినీ స్టేడియంలో జరుగుతున్న ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలలో కోరుట్ల శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు అండర్ 14 ఖోఖో ఆటలో ద్వితీయ స్థానాన్ని సంపాదించారు. మొదటినుండి ఉత్తమ ప్రదర్శన చేస్తూ ఫైనల్‌కు చేరుకొని ఫైనల్లో కూడా ఉత్తమ ప్రదర్శన చేసి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న కోరుట్ల పట్టణం శ్రీ సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులను ప్రబంధకారిని, సమితి సభ్యులు అభినందించడం జరిగింది. విద్యార్థులకు క్రీడల పట్ల విశ్వాసాన్ని కలిగిస్తూ క్రీడలలో రాణించే విధంగా ఉత్తమమైన కోచింగ్ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు సుమతి, క్రాంతి, అనిల్‌లను పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్‌లను అభినంధించి శుభాకాంక్షలు తెలిపారు.

## సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### - భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుజ్జె గంగాధర్

**సూర్య ఇబ్రహింపట్నం**



విజ్ఞానాన్ని పంచుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుజ్జె గంగాధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల (బండమిది బడి) ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగమణి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికాయి ప్రశంసా పత్రం పొందారు. ఈమేరకు ఏర్పాటు చేసిన సన్మాణ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో ఉత్తమ ఉపాధ్యాయురాలును శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలకు చేసిన సేవలను గుర్తించారు. విద్యార్థులు అభివృద్ధి కోసం పాటుపడుతున్న సిబ్బంది తీరును అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి, బిజెపి నాయకులు మాలేపు శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు పుప్పాల నాగేష్, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు గుమ్మల అరవింద్, అప్పని అనిల్, చింతం వెంకటేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని శుక్రవారం జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బుర్ర రాజా గౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్‌కు ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ అధికారులు హరి హరనాథ్, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య ఎలిగేడు**



ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను,పేద ప్రజలను మోసం చేసి నయవంచనకు గురి చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి-మోహన్ రావు ఆరోపించారు. ఎలిగేడు మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ పాలన పేరుతో దగా చేస్తూ రైతులను, పేద వర్గాల ప్రజలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు సకాలంలో ఎరువులను అందించి పంటలను కాపాడి అండగా నిలిచిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజల పక్షాన నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్‌పై కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మహిళలకు రూ.2500 రబీ పంటల బోనస్, పింఛన్ల పెంపు, కౌలు రైతుల భరోసా,కల్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వకుండా నయవంచనకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. రెండు నెలలుగా రైతులు యూరియా కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉదయం నుంచి రాత్రి వరకు క్యూ లైన్ లో నిలబడే దుస్థితికి తీసుకువచ్చారని తెలిపారు. కేసీఆర్ పాలనకు, రేవంత్ రెడ్డి పాలనకు ఎలాంటి వ్యత్యాసం ఉందో ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. గ్రామాల్లోని రైతులు పడుతున్న కష్టాలను తొలగించేందుకు రెండు రోజుల్లో అందరికీ సరిపడా యూరియాను అందించకుంటే బీఆర్ఎస్ పక్షాన ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రాచర్ల కొండయ్య బి.ఆర్.ఎస్ నాయకులు న్యాతరి పోచయ్య, కాంపల్లి బాపయ్య, బాసంపల్లి రాజేశం, గోలె లక్ష్మణ్, చీకటి సంతోష్, భూసారపు రమేష్, బంగ్లా శ్రీనివాస్, కొత్తి రెడ్డి శాంతా రెడ్డి, బాసంపల్లి వినోద్, చెవుల అజయ్, కాసర్ల కోమల్ రెడ్డి, రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సతీష్, పలమరు రాజ్ కుమార్, గుడి కందుల నరేష్, మధు, కప్పల మహేష్, కవంపల్లి నారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల ఆందోళన....

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని బొంపల్లి గుట్ట క్వారీల్లో జరుగుతున్న బాంబు బ్లాస్టింగ్‌పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బ్లాసింగ్ వల్ల పంట పొలాలు దెబ్బతింటున్నాయని పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు రోడ్డుపైకి వచ్చి రాస్తా రోకో చేశారు. క్వారీల్లో నిరంతరంగా జరుగుతున్న పేలుళ్ల కారణంగా భూమి కంపిస్తున్నట్లు అనిపిస్తోందని, పంటలు తీవ్ర నష్టానికి గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూకంపం వలె దద్దరిల్లుతున్న శబ్దాలు, గాలిలో వ్యాపిస్తున్న దుమ్ము కారణంగా పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆరోపించారు. నిత్యం బాంబులు పేలుతూనే ఉన్నాయి. ఇప్పటికే పలుమార్లు అధికారులకు సమస్యపై ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని రైతులు తీవ్రంగా తప్పుబట్టారు. పరిష్కారం లేని నేపథ్యంలో రోడ్డుపైకి వచ్చామని, ఇకపై తమ ఆవేదనను నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. క్వారీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా పంటలు నాశనం అయ్యాయని, రైతులకు తక్షణమే పరిహారం చెల్లించడంతో పాటు బాంబ్ బ్లాస్టింగ్ కార్యకలాపాలను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో రైతుల సమస్యపై అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.



## విధుల్లో చేరిన గ్రామ పరిపాలన అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని ఆరు రెవెన్యూ క్లస్టర్లు కలవు. ఇందులో ప్రస్తుతం గ్రామ పరిపాలన అధికారులుగా రవీందర్(పేరపల్లి), జ్యోతి (నాగారం), నాగరాజు (రొంపికుంట) క్లస్టర్లలో విధుల్లో నియమితులైనారు. అలాగే మరో జీపీవో అశోక్‌తో పాటు అలాగే దాసరి రాజేందర్, మంథని కృష్ణలకు క్లస్టర్లను కేటాయించలేదు. వీరికి గుండారం, జూలపల్లి, కమాన్ పూర్ క్లస్టర్లకు సంబంధించిన బాధ్యతలు అప్పగించనున్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ఆదివారం పేట ఎస్‌సి కాలనీ లోని ఇల్లందుల సన్నీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రూ.2 వేలు, 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎలువాక కొమురయ్య, సీనియర్ నాయకులు ఆరెల్లి సాయిలు, రామగిరి మండలం యూత్ ఉపాధ్యక్షులు గోడిశేల సంతోష్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కన్నూరి శ్రీకాంత్, చింతల కిషన్ రెడ్డి, ఇల్లందుల సంజీవ్, బొడ్డు కృష్ణ, బండ కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సొంత ఇల్లు కోసం సీఐటీయు పోరాటం

**- సొంత ఇల్లు కోసం 1910 కార్మికులు ఓటు వేశారు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గత నాలుగు సంవత్సరాలుగా సీఐటీయూ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులకు సొంతింటి కల నెరవేరాలని పోరాటం చేస్తుందని యూనియన్ ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య అన్నారు. ఆర్జీ-3 డివిజన్ సెంటినరీకాలనీ, గనులపై శుక్రవారం సొంత ఇల్లు కావాలా! క్వార్టర్ కావాలా! నినాదంతో అభిప్రాయ సేకరణ బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించామని తెలిపారు. గతంలో ఆమరణ దీక్ష చేపట్టడం జరిగిందన్నారు.అన్ని సంఘాలు కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మర్చిపోయారని ఆయన ఆరోపించారు. రాజకీయ పార్టీలు కూడా హామీ ఇచ్చాయి. కార్మికుల అభిప్రాయం రెపరండం దీనిని సహించలేక కొన్ని సంఘాలు యాజమాన్యం పైన ఒత్తిడి తీసుకొచ్చి మైన్స్ పైన బ్యాలెట్ బాక్స్‌లు పెట్టకుండా గేట్ బయట పెట్టాలని ఒత్తిడి చేసి గొడవ చేసి బయటకు పంపారన్నారు. అయిన కార్మికులు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు వేసి అభిప్రాయం వెలిబుచ్చారు.1927 ఓట్స్ పోల్ అయినవి. అందులో 1910 సొంత ఇల్లు కావాలని, 15 క్వార్టర్ కావాలని, 02 పేల్ అయినవని ఆయన తెలిపారు. కావున గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం సొంతింటి కల సమస్య నెరవేర్చాలని,లేనిచో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల మద్దతుతో మరో పోరాటానికి సిద్ధమవుతమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈ.కుమార్, ఎం.వెంకటేశ్వర్లు, కే. వేణుగోపాల్, ఎం.ప్రభాకర్, కే.సత్తయ్య, I.శ్రీనివాస్, గోపాల్, వి. విజయ్ కుమార్ రెడ్డి, రాజేష్, విజేందర్ రెడ్డి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్‌ను సన్మానించిన కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీరాంపూర్ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్యతో పాటు పలువురు ధర్మకర్తలు కట్కూరి సమ్మిరెడ్డి, ఉప్పుల శ్రావణ్ కుమార్, కొండ శ్రీనివాస్‌లను మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లుతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మార్కెట్ డైరెక్టర్లు శాలువాలతో సత్కరించారు. అనంతరం ఓదెల ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, ధర్మకర్తలు పలువురి నాయకులకు దేవస్థాన మేమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచ్ పొన్నమనేని దేవేందర్ రావు, మాజీ ఎంపీటీసీలు బంగారు లావణ్య రమేష్, మొగిలి సదానందం, మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, కలవేన రాజయ్య, ఓదెల దేవస్థానం ధర్మకర్తలు కట్కూరి సమ్మిరెడ్డి, ఉప్పుల శ్రావణ్ కుమార్, కొండ శ్రీనివాస్, నాయకులు అల్లం దేవేందర్, రానవేన శ్రీనివాస్, సాంబశివరెడ్డి, రాజయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుకు ఘనస్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు

**సూర్య- సుల్తానాబాద్**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకమై తొలిసారిగా సుల్తానాబాద్ మండల కేంద్రానికి విచ్చేసిన వెరబెల్లి రఘునాథ్ రావుకు శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సుల్తానాబాద్ బీజేపీ శ్రేణులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. రఘునాథ్ రావు వెంట పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్ నేత ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కుకట్ల నాగరాజు, నాయకులు కడారి అశోక్ రావు, కొమ్ము తిరుపతి యాదవ్, ఎల్లేంకి రాజు, లంక శంకర్,రగుపతి రావ్, నగులమాల్యాల తిరుపతి, కొల్లూరి సంతోష్, కోట నాగేశ్వర్, గుడ్ల వెంకటేష్, కందునూరి కుమార్,ఎగోలపు శ్రీనివాస్, చిట్టవేని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 ఏరియాలోనీ ఓసిపీ-2 ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న వీరగోని సంతోష్ కూతురు వర్షిణి పుట్టిన రోజు సందర్భంగా మచ్చుపేట గ్రామానికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పిల్లలకు సహాయం చేయడం నేర్పడం అంటే, మానవత్వానికి విత్తనం నాటడమే కాబట్టి ప్రస్తుత సమాజంలో పిల్లలను సేవా కార్యక్రమంలో పాల్గొనేలా చేయాలని తెలిపారు. అలాగే చేసేది చిన్న సహాయం అయినప్పటికీ పేద కుటుంబానికి చాలా పెద్ద సహాయంగా ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి, మంద సురేష్, అంబటి చిరంజీవి, గాంధీ శ్రీనివాస్, బోయినపల్లి శ్రీకాంత్ రావు, సతీష్, ప్రదీప్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు, ఇన్వెసి ట్గేషన్, చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి,కోర్టులలో నేరస్తులకు శిక్షలు పడేవిధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "కేసు నమోదు, సమర్థవంతమైన విచారణ" అంశంలపై పోలీసు అధికారుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని అన్నారు. కేసుల దర్యాప్తు ఒక సమగ్ర ప్రక్రియ అని ఎఫ్ఐఆర్ నమోదు నుండి చార్జీషీట్ సిద్ధం చేయడం వరకు



ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని అన్నారు.కేసు ఫైల్ తయారీలో ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా సిద్ధం చేస్తేనే కోర్టులో న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో, నాన్ గ్రేవ్ ,క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో,గంజాయి మరే ఇతర మత్తు పదార్థాల కేసులలో పక్కా ప్రొసీజర్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి త్వరగతిన కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. సాక్ష్యాలను సేకరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సీసీటీవీ ఫుటేజీ, డిజిటల్ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాల ప్రాధాన్యం, సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేసే పద్ధతులు, కొత్త చట్టాలకు సంబంధించిన ముఖ్య నిబంధనలు, చార్జీషీట్ ఫైల్‌ను సక్రమంగా సిద్ధం చేసే విధానం, కేసుల దర్యాప్తులో తలెత్తే సవాళ్లు, వాటిని అధిగమించే పద్ధతులపై ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు దర్యాప్తు విధానంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. శిక్షణా కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, సి.ఐలు అనిల్ కుమార్, సురేష్, సుధాకర్, రామ్ నర్సింహ రెడ్డి, రవి, కరుణాకర్, ఎస్.ఐలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఒకరోజు వర్క్ షాప్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మేరా యువభారత్ (మై భారత్) జగిత్యాల్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ గుంజపడుగు ఆధ్వర్యంలో శుక్రవారం జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ & పీజీ కళాశాలలో ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ పైన ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము మొదటగా స్వామి వివేకానంద చిత్రపటానికి అతిథుల చేత పూల మాలవేసి ప్రారంభించడమైనది. కార్యక్రమానిలో మొదట మై భారత్ జగిత్యాల్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం.వెంకట్ రాంబాబు కార్యక్రమం ఉద్దేశాన్ని మై భారత్ నిర్వహించే వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించడమైనది. విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక స్వాలంబన దిశగా తమ జీవితాన్ని కొనసాగించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హ్యూమన్ రీసర్చ్ పర్సన్ సంతోష్





మాట్లాడుతూ బ్యాంకు అకౌంట్లకు సంబంధించి,అదే మాదిరిగా బ్యాంకుల ద్వారా పొందే అటువంటి వివిధ రకాలైనటువంటి లోన్స్‌కు సంబంధించి లోన్స్ పొందే అటువంటి విధానం గూర్చి తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జిల్లా యూత్ అధికారి చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్ వివిధ కేంద్ర ప్రభుత్వం అమలుపరిచే పథకాల గురించి వాటి ప్రయోజనాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పీఎంఈజీపి, పీఎం విశ్వకర్మల యోజన, పి ఎం కౌసల్య యోజన, డిజిటల్ ఇండియా, పీఎం ముద్ర యోజన, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం మరియు ఇతర పథకాల గురించి మాట్లాడుతూ పరిశ్రమల శాఖ ద్వారా వివిధ రకాలైనటువంటి వ్యాపారాలు పరిశ్రమలు స్థాపించుకునే విధానం గూర్చి తద్వారా పొందే అటువంటి ఆర్థిక సహాయం గూర్చి వివరించడం జరిగింది. ఎక్కడ చేయాలి, అనే అంశాల పైన వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ కృష్ణ కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్ పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న 60 మంది యువతి యువకులకు అతిధుల చేత సర్టిఫికెట్స్ వివిధ పథకాల యొక్క పూర్తి వివరణతో కూడిన పుస్తకాలను ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మై భారత్ జగిత్యాల్ యువజన వాలంటరీ మారం గణేష్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు హరీష్, మల్లికార్జున్, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి, విద్యార్థుల పెంపుకు కృషి చేయడం అభినందనీయం

**- మండల విద్యాధికారి రాఘవులు**

**సూర్య,రాయికల్**



విద్యాభివృద్ధికి,పాఠశాలలో విద్యార్థుల పెంపుకు రాయికల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కలిసికట్టుగా విద్యాభివృద్ధికి పాటుపడుతూ,విద్యార్థుల సంఖ్య అధికంగా పెంచి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని ఆయన తెలిపారు.ప్రస్తుతం పాఠశాలలో 162 మంది విద్యార్థులు విద్యను అభ్యసించడం అభినందనీయమని ఆయన అన్నారు.విద్యార్థులకు నేటి ఆధునిక యుగంలో సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించేందుకు దృశ్య,శ్రవణ మాధ్యమం ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలపడంతో,పాఠశాలకు ప్రోత్సాహకంగా ఎమ్మార్సి నిధుల నుండి రూ.10 వేలు అందివ్వడం జరిగిందని ఎంఈఓ రాఘవులు తెలిపారు.ప్రోత్సాహక నిధులకు మరో రెండు వేల రూపాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నరసయ్య అందజేయడంతో విద్యార్థులకు ఉపయోగపడే టెలివిజన్ ను కొనుగోలు చేసి విద్యార్థులకు దృశ్య, శ్రవణ పాఠాలను,అలాగే డిజిటల్ తరగతి గదినీ మండల విద్యాధికారి రాఘవులు ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్,ఉపాధ్యాయులు పురె శ్రీనివాస్, వేల్పుల గంగరాజం,లక్కడి రాజిరెడ్డి,మండలోజు రవీందర్,మచ్చ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**- నూతన గృహప్రవేశ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం సర్పరాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా మూడు ఇండ్లు పూర్తై శుక్రవారం నూతన గృహప్రవేశ వేడుకలు నిర్వహించగా ఇట్టి గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని గృహ నిర్మాణ నిర్వాహకులకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇంటికి పెద్దన్నలా నూతన వస్త్రాలను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజా అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పైలెట్ ప్రాజెక్టు కింద సర్పరాజు పల్లి గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని అందులో మూడు ఇండ్లు పూర్తయి శుక్రవారం గృహప్రవేశాలు నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు మిగతా లబ్ధిదారులు కూడా త్వరగా ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, తోపాటు ఎంపీడీవో రామకృష్ణ, గ్రామ కార్యదర్శి మాధవి,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలి

**- జడ్పీ సీఈఓ,ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి**

**సూర్య,రాయికల్**



గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని జడ్పీ సఈవో మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి అన్నారు.మండలంలోని అల్లీపూర్ గ్రామంలో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఆయన తనిఖీ చేసారు.ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది,అలాగే విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి స్వచ్ఛత పాటిస్తూ,శానిటేషన్ పనులు చేపట్టాలని సంబంధిత ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే విద్యార్థులతో కలిసి సహ పనికి భోజనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి,పంచాయతీ రాజ్ ఏఈ ప్రసాద్,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సభ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్ శక్తి లో భాగంగా, మహిళా సాధికారత కేంద్రం10 రోజుల స్పెషల్ అవగాహన కార్యక్రమములో భాగంగా బాల సభ జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. బాల బాలికలకు పొక్సో యాక్ట్-2012 చట్టం యొక్క ఉద్దేశం శిక్షలు చట్టాల గురించి వివరించడం జరిగింది. అందులో భాగంగా, బాల బాలికలకు లైంగిక వేధింపుల నుండి వచ్చిన చట్టమే అనీ, 18 సవంత్సరాలలోపు బాలికల పైన లైంగిక (అత్యాచారానికి) వేధింపులకు గురిచేస్తే నేరము రుజువైతే నిందితుడు జీవిత ఖైది లేదా 10 నుండి 20 సవంత్సరాల జైలు శిక్ష అమలు అవుతుందని. క్రమశిక్షణతో విద్యను నేర్చుకోవాలని, మంచి వ్యక్తిత్వాన్ని, నైతిక విలువలు పెంపొందించుకోవాలని తెలియచేయడం జరిగింది.మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, స్వప్న, గౌతమి, హేమశ్రీ, షి టీమ్ మెంబర్ పూజిత, చైల్డ్ హెల్ప్ లైన్ టీమ్ అన్నపూర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, విద్యార్థుని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు

**- అడిషనల్ కలెక్టర్ బి. రాజా గౌడ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాజా గౌడ్ అన్నారు. అడిషనల్ కలెక్టర్ ఛాంబర్లో నూతనంగా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.రాజా గౌడ్‌ను తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియే షన్స్ జగిత్యాల శాఖల అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా సంఘాల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్చాలు అందించి స్వాగతించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ గతంలో జగిత్యాల జిల్లా రెవెన్యూ అధ్యక్షుడుగా విశిష్ట సేవలు అందించారని అభినందించారు.ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల కోసం చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి పి.హన్మంత రెడ్డి,,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శులు కట్ట గంగాదర్,దిండిగాల విఠల్,రెవెన్యూ కుటుంబ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రిషనల్ సపోర్ట్ కిట్ల పంపిణీ

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి పీహెచ్సీలో వైద్యాధికారి డాక్టర్ ఆఫీజ ఆధ్వర్యంలో నిక్షయ్ పోషణ్ యోజన కార్యక్రమంలో భాగంగా న్యూట్రిషనల్ సపోర్ట్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం సిహెచ్ఓ డాక్టర్ అంజలినా,పీఓ ఎన్విబిడిసిపి డాక్టర్ అనిత, సబ్ సెంటర్ తంగళ్ళపల్లి వైద్య సిబ్బంది



జ్యోతి,ప్రమీల, సబ్ సెంటర్ చంద్రంపేట వైద్య సిబ్బంది అనిత,శ్రావణి, పెద్దూరు సబ్ సెంటర్ వైద్య సిబ్బంది రమాదేవి,మమత, గంగాదేవి, సంతోష,ఎంపి హెచ్ ఎస్కే ప్రమీల,హెల్త్ అసిస్టెంట్ సతీష్ కుమార్, ఎంఎల్ హెచ్పి డాక్టర్ లక్ష్మి ప్రసన్న, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

రెనే హాస్పిటల్‌లో

# అధునాతనమైన గుండె శస్త్ర చికిత్స విజయవంతం

## - అక్టోబర్ చివరి వారంలో రోబోటిక్ టెక్నాలజీ ద్వారా కీలు మార్పిడి చికిత్స ప్రారంభం



**సూర్య కరీంనగర్**

కేవలం మెట్రోపాలిటన్ పట్టణాలకు మాత్రమే పరిమితమైన మిక్స్ అనగా మినిమల్లీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ (Minimally Invasive Cardiac Surgery), నేడు స్థానిక రెనే హాస్పిటల్‌లో సీనియర్ రోబోటిక్, MICS కార్డియోథొరసిక్ సర్జన్ డా.రవికుమార్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా డా.రవికుమార్ మాట్లాడుతూ అతి చిన్న కోత ద్వారా గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయడం దీని ప్రత్యేకత. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటకి చెందిన అజయ్ కుమార్ అనే 15 సంవత్సరాల బాలుడు పుట్టుకతోనే గుండెలో రంధ్రం కలిగి ఉండడం వల్ల గత 15 సంవత్సరాలుగా ఆయాసం రావడం ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ రావడం గుండెదడ, బరువైన పనులు చేయలేకపోవడం ఇలాంటి సమస్యలతో బాధపడడం జరిగింది. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ గుండె ఆపరేషన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా చేయడం జరిగింది. ఈ ఆపరేషన్ జరిగిన కేవలం మూడు రోజుల్లోనే పేషెంట్ తన బాధ నుండి పూర్తిగా కోలుకొని గతంలో ఉన్న సమస్యలన్నీ తీరిపోవడంతో ఆ కుటుంబం ఎంతో సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్స్ అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారు స్వామి మాట్లాడుతూ ఈ సమా వేశం ముఖ్య ఉద్దేశం కూడా నేడు కరీంనగర్ స్థాయిలోనే ఇంత అధునాతనమైన శస్త్రచికిత్సలు జరుగు తున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో కూడా తెలియాలని ఇలాంటి అధునాతనమైన ఆపరేషన్ చేయాలంటే అత్యధిక సదుపాయాలతో కూడిన హాస్పిటల్‌తో పాటు ఎంతో అనుభవం కలిగిన రోబోటిక్, MICS కార్డియోథొరసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్ లాంటి వైద్యులు ఉండడం అనేది అవసరం అని అన్నారు. నేడు వైద్యం అనేది AI టెక్నాలజీ ద్వారా ఎంతో పురోగతి సాధించడం జరుగుతోందని, ఎక్కడో విదేశాల్లో ఉండి కేవలం టెక్నాలజీ ద్వారా ఈ దేశంలో ఆపరేషన్లు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఆపరేషన్లు మన ప్రాతంలో చేయాలనే ఒక విజన్‌తో రెనే హాస్పిటల్ ముందుకు వెళ్తూ, సామాన్యులకు కూడా అధునాతన వైద్యం అందించాలని అని మా హాస్పిటల్ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఇంత విలువైన గుండెకు సంబంధించిన వైద్య చికిత్సను ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు అందించడం అనేది పేద ప్రజలకు ఎంతో ఉపయో గకరం అని, ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే శక్తి వంతమైన దేశంగా భారత దేశం ఎదుగు తుందని అన్నారు. ఇంకొక ముఖ్య విషయం ఏమనగా తెలంగాణలో మొట్టమొదటిసారిగా (హైదరాబాద్ మినహా) రోబోటిక్ టెక్నాలజీ ద్వారా కీలుమార్పిడి శస్త్రచికి త్స విధానాన్ని వచ్చే అక్టోబర్ చివరి వారంలో మన కరీంనగర్ రెనే హాస్పిటల్‌లో ప్రారంభిం చడం జరుగుతుందని, ఈ రోబోటిక్ చికిత్స అనేది హైదరాబాద్ కంటే అతి తక్కువ ఖర్చులో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అందించా లనేది తన లక్ష్యం అని అన్నారు. దీని కోసం గత రెండు నెలలుగా శిక్షణ పొందుతున్నాను అని తెలిపారు. రాబోయే రోజుల్లో వచ్చే ప్రతి అధునా తనమైన వైద్య విధానాన్ని మా రెనే హాస్పిటల్‌లో తీసుకు వచ్చేందుకు మేము ఎప్పుడూ ముందుం టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్వెన్ష నల్ కార్డియాలజిస్ట్ డా.దినకర్ తాటిమట్ల, పిల్లల గుండె వైద్య నిపుణులు డా.రాజా విజయేందర్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్‌లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు

## - 10 ఎకరాలలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి - ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల మండలం చల్గల్‌లో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయటం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 లక్షలతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్, 19 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. చల్గల్‌లో 10 ఎకరాలలో ఇండోర్ స్టేడియం మంజూరుకు తన వంతుగా కృషి చేస్తానని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. సైన్స్ ల్యాబ్‌తో పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుందనీ, ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ విద్యా రంగంలో మౌలిక వసతులు. కల్పిస్తున్నామన్నారు. చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు బోధనతో పాటు ఆటలు ఆటలు విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, తహసీల్దార్ వరంధన్, ఎంపిఓ రవి బాబు, ఎంఈఓ గంగాధర్, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్లు దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెండెం రాములు, బాల ముకుందం, అబ్బూరి మల్లేశం, శ్రీనివాస్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్, పెరుమండ్లు, తిరుపతి, వెంకటేష్, గంగారెడ్డి, గంగాధర్, దుమాల రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ లత దేవి, ఎఈలు రాజమల్లయ్య, ధనుంజయ్, నాయకులు, ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా పంపిణీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## - పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు తప్పనిసరి - రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**సూర్య కోనరావుపేట**

రైతులు యూరియా తీసుకునే సమయంలో పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డుతప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సూచించారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, సుద్దాల గ్రామాల రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన యూరియా పంపిణీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులను యూరియా బస్తాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలానికి 1500 యూరియా బస్తాలు వచ్చాయని, వాటిని రైతుల అవసరాల మేరకు పంపిణీ చేస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎరువులు అవసరమైనంత మాత్రమే వినియోగించాలని, అధికంగా తీసుకెళ్లడం లేదా నిల్వచేయడం వల్ల ఇతరులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. ప్రతి రైతు తన అవసరానికి అనుగుణంగా మాత్రమే ఎరువులు పొందాలని స్పష్టం చేశారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన విధంగానే ఎరువులు, యూరియాను వాడితే పంట దిగుబడులు అధికంగా వస్తాయని రైతులకు అవగాహన కల్పించారు. అయన వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక

**సూర్య కరీంనగర్**

అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థి ఎం. ఈశానా (6వ తరగతి) జిల్లా స్థాయి యోగా పోటీలలో మూడో స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి ప్రాంగణంలో జరిగిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యత, మానసిక-శారీరక లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా స్వాగతోత్సవం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మీ సత్య వర్ధన్ రావు ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత ఉత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నగర మున్సిపల్ కమిషనర్ ప్రపోల్ దేశాయి, కరీంనగర్ డిఐఈఓ గంగాధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఇతర కళాశాలల ప్రిన్సిపల్స్ ఆంజనేయరావు, రాజేశ్వరరావు, ఏ. నిర్మల, వెంకటరమణాచారి, శశిధర్ శర్మ, బల్వీర్ సింగ్, కళాశాల అధ్యాపకులు వి. ప్రమీల, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో కొత్త 5.0 MVA ట్రాన్స్‌ఫార్మర్‌తో విద్యుత్ సరఫరా మరింత స్థిరం

**సూర్య కరీంనగర్ టౌన్**



టీజీఎన్‌పీడీసీఎల్ వినియోగదారుల పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తోంది. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఉపవిభాగంలోని అక్నూర్ సబ్‌స్టేషన్‌లో 5.0 MVA అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (PTR), వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ (VCB) విజయవంతంగా చార్జ్ చేయబడిందని కరీంనగర్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మేక రమేష్ బాబు తెలిపారు. ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ లోడును తగ్గించడంతో పాటు వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన, స్థిరమైన విద్యుత్ సరఫరా అందించడం సులభమవుతుంది. అదనంగా, విద్యుత్ అంతరాయాలు తగ్గి, వినియోగదారుల సౌకర్యం మరింత పెరుగుతుంది. ఎన్‌పీడీసీఎల్ సంస్థ వినియోగదారుల సంతృప్తిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని భవిష్యత్తులో కూడా మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో DEs ఎస్. లక్ష్మారెడ్డి, పి. చంద్రమౌళి, ADE పి. శ్రీనివాస్, AE జి.శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఈస్ట్ జోన్ "సేవ పక్షం" కార్యక్రమాల కోసం ప్రధాన నాయకుల సమావేశం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని బీజేపీ ఈస్ట్ జోన్ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి ప్రారంభమయ్యే "సేవ పక్షం" కార్యక్రమాల గురించి ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన 15 రోజులపాటు సెప్టెంబర్ 17 (ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం) నుండి అక్టోబర్ 2 (మహాత్మా గాంధీ వర్ధంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి) వరకు జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని, నాయకులను దిశా నిర్దేశం చేసి కార్యాచరణలో పాల్గొనమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ అవుదుర్తి శ్రీనివాస్, మాసం గణేష్, శశికాంత్, రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బూర శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఈ విషయాన్ని ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి మంచి మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బూర పోశెట్టి, బూర శ్రీనివాస్, నామని విజేందర్‌లు పాల్గొన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రహణం వీడేదెన్నడో...?

**- రెండేళ్లుగా పిల్లర్లకే పరిమితం - కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. అధికారుల పర్యవేక్షణ లోపం..**

**- రాకపోకలకు అంతరాయం - ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట– లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగు పై నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రహణం వీడడం లేదు. ఏళ్లుగా ఎదురు చూస్తున్న ప్రజలకు నిరాశే మిగులుతోంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపంతో బ్రిడ్జి పనులు పిల్లర్ల దశలోనే నిలిచాయి. బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం ఎప్పుడో... అంటూ ప్రజలు నిట్టూరుస్తున్నారు. ఇంకా ఎగువ మానేరు పొంగి గతంలో నిర్మించిన లోలెవెల్ వంతెన పై నుండి నీరు వెళ్లి రాకపోకలకు అంతరాయం కలిగేది. ఇక్కడి ప్రాంత ప్రజలు నాయకులు సమస్యను బ్రిడ్జి నిర్మాణం కొరకు మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ ను కోరగా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 10కోట్ల 60 లక్షల నిధులు మంజూరు చేసి రెండేళ్ల క్రితం పనులకు శంకుస్థాపన కూడా చేశారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కాంట్రాక్టర్ పాత లోలెవెల్ వంతెన పక్కనుండి కాకుండా పాత లోలెవెల్ వంతెనను కూల్చివేసి అదే స్థానంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు పాత లోలెవెల్ వంతెనను కూల్చివేశారు. వంతెన



నుండి తీసిన లక్షలు విలువ చేసే సలాకాను బహిరంగంగా వేలం వేయకుండా అధికారులు నాయకులు బహిరంగంగానే అమ్ముకున్నారనే వార్తలు కోకొల్లలు.. సిద్దిపేట– కామారెడ్డి వెళ్లడానికి ప్రధాన రహదారి మార్గం ఇదే కాబట్టి ప్రతి వర్షాకాలం మానేరు వాగుపై ఏర్పాటుచేసిన తాత్కాలిక మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో గ తేడాది నెల రోజులకు పైబడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు ఎగువ మానేరు ఉప్పొంగి మానేరు వాగుపై ఏర్పాటుచేసిన తాత్కాలిక మట్టి రోడ్డు కూడా కొట్టుకుపోయి 15 రోజుల నుండి రాకపోకలు నిలిచిపోయాయి. గంభీరావుపేట నుండి లింగన్నపేటకు వెళ్లాలంటే కేవలం నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటుంది. వాగు పారుతున్న సమయంలో గంభీరావుపేట నుండి కోరుట్ల పేట మల్లారెడ్డిపేట లింగన్నపేటకు రావాలంటే దాదాపు 15 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తొందరగా అయ్యేటట్టు చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి..**



మానేరు వాగు పై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి. కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యంతో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. శంకుస్థాపన చేసి రెండేళ్లు దాటుతున్న బ్రిడ్జి పిల్లర్ల దశ దాటనే లేదు. బ్రిడ్జి పనులను తొందరగా చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.

**- దోసల చంద్రం , ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షుడు, గంభీరావుపేట**

# హుజురాబాద్‌ను ముంచెత్తిన వాన

**- లోతట్టు ప్రాంతాలు జలమయం - ఇళ్లలోకి చేరిన నీరు**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ డివిజన్ లో రెండు దశాబ్దాలుగా ఎన్నడూ లేనట్టుగా కుండపోత వర్షం మాదిరిగా వర్షం కురవడంతో హుజురాబాద్ ప్రాంతంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. గురువారం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు వర్షం కురువగా 197.8 మిల్లీమీటర్ల వర్షపాతంగా నమోదయింది. హుజురాబాద్ ప్రాంత చరిత్రలోనే ఇంత బాగా వర్షం కురవడం ఇది మూడవసారని ప్రజలు అంటున్నారు. ఇప్పటి వరకు అత్యంత వర్షపాతం 10 సెంటిమీటర్లు మాత్రమే కురిసిందని, సుమారు 20 సెంటీమీటర్లు హుజురాబాద్ లో కురవడం ఇదే మొదటిసారి అని ప్రజలు అంటున్నారు. డివిజన్ లో కొత్తగట్టులో 90.3 మిల్లీమీటర్ల వర్షపాతం, సైదాపూర్ మండలం వెంకయ్య పల్లి లో 108.0 మిల్లీమీటర్ల వర్షపాతం, జమ్మికుంట పట్టణంలో 77.0 మిల్లీమీటర్ల వర్షపాతం, తనుగులలో 25.5 మిల్లీమీటర్ల వర్షపాతం, మల్యాలలో 81.0 మిల్లీమీటర్ల వర్షపాతం, వీణవంకలో 84.5 మిల్లీమీటర్ల వర్షపాతం, కొత్తపల్లి ధర్మారంలో 70.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలుపుతున్నారు. హుజురాబాద్ పట్టణంలో కురిసిన భారీ వర్షానికి హుజురాబాద్ పట్టణ శివారులో ఉన్న చిలక వాగు వాన వరద నీటితో ముంచెత్తింది. గుండ్ల చెరువు, మోడల్ చెరువు లు వరద నీటితో నిండిపోయాయి. చెక్ డ్యాములు మత్తళ్లు దూకాయి. మోడల్ చెరువు వరద నీటితో నిండగా నీరు మత్తడి పడుతుంది. పట్టణంలోని మామిండ్లవాడ ప్రాంతంలోని పలు లోతట్టు ప్రాంతాలలో భారీ వర్షానికి వీధులన్నీ జలమయం కాగా పలు ఇండ్లలోకి నీరు రావడంతో రాత్రంతా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఉర్దూ భవన్ పాఠశాల నీటిలో మునిగిపోయింది. శ్రీ రామానుజ కాలనీలో వరద నీరు ఇండ్ల మధ్య నుండి జోరుగా వస్తుండడంతో పలు ఇళ్లలోకి నీరు చేరింది. విద్యానగర్ లోని పలు ఇండ్లలోకి డ్రైనేజీలు చిన్నగా ఉండటం వల్ల నీరు చేరడంతో ఆ ఇండ్ల లో నివసించే వారు చాలా ఇబ్బంది పడ్డారు. డిసిఎంఎస్ కాంప్లెక్స్‌లోని పలు



షాపుల్లోకి నీరు ప్రవేశించాయి. బుడగ జంగం కాలనీలో ఒక ఇల్లు పాక్షికంగా దెబ్బతినగా, పలు ఇండ్లలోకి నీరు వచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టాయి. చిలక వాగు ఉధృతంగా వరద నీటితో పారుతుండడంతో హుజురాబాద్ – కనుకుల గిద్దె గ్రామాల మధ్య రాకపోకలు దెబ్బతిన్నాయి. వరద నీటితో దెబ్బతిన్న ప్రాంతాలను శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆర్డీవో రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, తహశీల్దార్ కనకయ్య, కమిషనర్ సమ్మయ్యలు సందర్శించి పరామర్శించారు. భారీ వర్షంతో ఇబ్బంది పడ్డ ప్రజలను హుజురాబాద్ పట్టణంలో రెండు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అధికారులు వారిని అక్కడికి తరలించారు. ఇంతకాలం హుజురాబాద్ ప్రాంతంలో సక్రమంగా వర్షాలు పడక ఇబ్బంది పడ్డ రైతులు గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో తమ వ్యవసాయానికి ఇబ్బందులు తప్పినట్లేనని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





# "మినీ సరస్ ఫెయిర్" ప్రారంభం

**సూర్య, కరీంనగర్**

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి 18 వరకు అంబేద్కర్ స్టేడియంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో "మినీ సరస్ ఫెయిర్ -2025" నిర్వహిస్తున్నారు. గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన చేనేత, హస్తకళల, ఆహార ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తూ విక్రయించనున్నారు. ఈ ఫెయిర్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాలు ప్రదర్శించిన పలు హస్త కళా వస్తువులను, చేనేత వస్త్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, మెప్మా పీడీ స్వరూప రాణి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కలెక్టర్ ఆదేశాలు బేఖాతారత్

**- ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలంటున్న స్థానిక ప్రజలు**

**- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని వైనం**

**- యథేచ్ఛగా కబ్జాదారులు పంట సాగు చేస్తున్న వైనం**

**సూర్య, ముస్తాబాద్**



సాధారణంగా భూ కబ్జాలు, ఆక్రమణలు వెలుగులోకి వస్తే.. అధికారులు వెంటనే చర్యలకు దిగాలి. అక్రమార్కులకు నోటీసులు ఇవ్వాలి.ఆ భూము లను స్వాధీనం చేసుకోవాలి.ఆ భూములు ప్రభుత్వానివి అని.. ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ బోర్డులు పెట్టాలి.కానీ ముస్తాబాద్ మండలంలో మాత్రం అందుకు విరుద్ధం.ఇక్కడ భూ ఆక్రమణలు వెలుగు లోకి వచ్చి ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకున్న మండల సంబంధిత స్థానిక రెవెన్యూ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తు న్నారని,హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు స్థానిక ప్రజలు వాపోతున్నారు.భూ కబ్జా చేసుకుని పంట సాగు చేస్తున్న వ్యక్తులకు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చారు.భూమిలో ఉన్న పంటను స్వాధీనం చేసుకోలేదు.వారు చేసిందల్లా కేవలం 'ఇది ప్రభుత్వ భూమి.. ఆక్రమిస్తే శిక్షార్హులు' అని, పంట సాగు చేస్తున్న వ్యక్తులకు నామ్ కే వాస్తుగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కొన్నారని విమర్శలు వ్యక్తమవు తున్నాయి.రెవెన్యూ అధికారుల తీరుపై అనుమానాలు వస్తున్నాయి.ఇంత జరిగినా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడంతో నిర్లక్ష్యం వహి స్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఓవైపు మామూళ్లు,మరోవైపు రాజకీయ ఒత్తిళ్లతో అక్రమార్కులపై అధికారులు చర్యలకు ఉపక్రమించడం లేదని విమర్శిస్తున్నారు.కేవలం హెచ్చరిక జారీ చేశామని,ఎటువంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదని,ఇప్పటికైనా కబ్జాదారులు ప్రభుత్వ స్వాధీనం చేసుకున్న భూమి వైపు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# లైంగిక వేధింపుల కేసులో తహసీల్దార్ అరెస్ట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



లైంగిక వేధింపుల కేసులోపెగడపల్లి తహసీల్దార్ రవీందర్‌ను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు. మహిళా ఉద్యోగిని లైంగిక వేధింపులకు గురి చేసినట్టు బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టి తహసీల్దార్ ను అరెస్ట్ చేసినట్టు ఆయన వివరించారు. కాగా విధి నిర్వహణలో తనతో కలిసి పనిచేసే ఓ మహిళా ఉద్యోగిని తహసిల్దార్ వాట్సాప్‌లో అసభ్యకరంగా మెసేజ్‌లు పెట్టడం కాల్ చేసి వేధించడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం

# సరైన సమయంలో వ్యాక్సిన్ తోనే ప్రాణాలకు రక్షణ.

**- ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కృషి.**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్**

**సూర్య, జగిత్యాల**



హెపటైటిస్ బి వాక్సిన్ అవగాహన లేక వేసుకోక పోవడం తో అనేకమంది చనిపోతున్నారని, సరైన సమయంలో వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల ప్రాణాలను రక్షించుకోవచ్చుని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్ బి వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హెపటైటిస్ బి వాక్సిన్ అవగాహన లేక వేసుకోక పోవడం తో అనేకమంది చనిపోతున్నారు. ప్రజా ప్రతినిధులు,వైద్యులు వాక్సిన్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఐదు ఏండ్ల కు ఒక సారి బూస్టర్ డోస్ తీసుకోవాలినీ సూచించారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పై అత్యధిక నిధులు కేటాయిస్తూ,ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని, విద్యా వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోదన్నారు రాష్ట్రంలో అత్యదిక పల్లె దవాఖానాలు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందన్నారు.వైద్యులు సేవా భావం తో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ప్రమోద్, డిప్యూటీ డి ఎ అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, సుమన్ రావు, సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్, ఆర్ ఎం ఓ డా.గీతిక, హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు టివి సూర్యం, డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీపతి, డాక్టర్ శ్రీకాంత్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ తెరిచేందుకు కాంగ్రెస్ ప్రణాళిక..

**- 175 కోట్ల బకాయిలు చెల్లించిన కాంగ్రెస్. - అవగాహన లేకుండా మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు..**

**- రాష్ట్ర కిసాన్ సెల్ జాయిన్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి**

**సూర్య మెట్‌పల్లి:-**
ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధము చేసిందని. షుగర్ ఫ్యాక్టరీలో బకాయిలో ఉన్న 175 కోట్ల రూపాయలను చెల్లించిందని. త్వరలో షుగర్ ఫ్యాక్టరీ పనులు ప్రారంభమవుతాయని. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు ఇవేమీ తెలియకుండా ఇష్టం వచ్చిన రీతిగా మాట్లాడుతున్నాడని. కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి పార్టీ ఎంపీ ధర్మపురి అరవింద్ ల మాట తప్పే పార్టీ కాదని. ఎన్నికల్లో గెలిస్తే తన సొంత నిధులతో షుగర్ ఫ్యాక్టరీని నడిపిస్తానని అరవింద్ చెప్పి మాట తప్పడని. దానిని బిజెపి జిల్లా అధ్యక్షుడు మర్చిపోయినట్లు ఉన్నాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ జాయిన్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ లు అన్నారు. టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గత రెండు రోజుల క్రితం బీజేపీ మీడియా సమావేశంలో యాదగిరి బాబు మాట్లాడిన మాటలన్నీ వట్టి మాటలేనని,మొదటిసారి ఎంపీగా గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ కట్టిస్తా అని అన్నా ధర్మపురి అరవింద్



ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. తిరిగి మరో మారు ఎన్నికల స్టంట్ గా షుగర్ ఫ్యాక్టరీ తెరపైకి తెచ్చి రైతులను మోసం చేసి ఎంపీగా గెలిచిన అరవింద్ షుగర్ ఫ్యాక్టరీని పట్టించుకోలేదని అన్నారు. అప్పటి పాదయాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ వద్ద బస చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం ఏర్పడగానే షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసి దానికి ఒక కమిటీని నియమించి ఏకకాలంలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడానికి పది సంవత్సరాలుగా ఉన్న బకాయిలలో 175 కోట్ల బకాయిలు చెల్లించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని. అసలు షుగర్ ఫ్యాక్టరీ గురించి ఎటువంటి అవగాహన లేకుండా మాట్లాడి యాదగిరి బాబు రైతులు, ప్రజల ముందు నవ్వుల పాలు కావద్దని హితవు పలికారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిన విషయం రైతులు మర్చిపోలేదని,రైతులపై బిఆర్ఎస్ ప్రభుత్వం మోపిన కేసులను సైతం రైతులు మర్చిపోలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ,బిజెపి పార్టీ రెండు పార్టీలు ప్రజల్ని మోసం చేస్తేనే గుణపాఠంగా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారం లోకి తీసుకొచ్చారని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మాటమీద నిలబడ్డదని దానిని ఓర్వలేని తనంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమాల్ని మానుకోవాలని హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన,ప్రజల కొరకు పని చేస్తుందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించుకొని రైతుల కళ్ళల్లో ఆనందం చూసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని మీరెన్ని అబద్ధపు మోసపూరిత మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని రైతులెప్పుడూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్,సింగరపు అశోక్,శంకర్,గణేష్,కోరే రాజ్ కుమార్, శ్రీలోక్,రంజిత్, అన్వర్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో ఎండపల్లి బిఆర్ఎస్ కార్యకర్తలకు సమీక్ష సమావేశం

**ఎండపల్లి సూర్య**
బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ,స్థానిక సంస్థల ఎన్నికల పై కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఎండపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొన్నారు, ఈ సమావేశంలో గ్రామాల వారీగా పార్టీ పరిస్థితి,రాబోయే స్థానిక ఎన్నికలను ధీటుగా ఎదుర్కోవడానికి దిశా నిర్దేశం చేశారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ,స్థానిక ఎన్నికల్లో నాయకులు కలిసి కట్టుగా పనిచేసి రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం



సాధించాల ని అన్నారు.తెలంగాణ రాష్ట్రం రాక ముందు తెలంగాణ వలసలు, కరువు ఉండేదని, కెసిఆర్ వచ్చిన తర్వాత అన్ని సంక్షేమ పథకా లను అన్ని వర్గాలకు అందించారు అని తెలిపారు. ఎన్నికల్లో 80 లక్షల మంది రైతులకు రుణ మాఫీ, రైతు బంధు పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసి చేసిందని అన్నారు. 20 ఏళ్ళు గడుస్తున్నా రిపేర్ ఎందుకు చేయలేదు.అని అడి గితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర సమా ధానం లేదు,అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అమలు కానీ హామీల ను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని,రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామ స్థాయిలో బిఆర్ఎస్ కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని, ప్రజలకు దగ్గరికి వెళ్ళి వారి సమస్యలను పరిష్కరించే దిశ´గా కృషి చేయాలని కోరారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి కొత్తపేట మాజీ గ్రామ శాఖ అధ్ యక్షులు గుర్రాల రాజేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల

**- క్షేత్ర పర్యటనలో శైవలాల సేకరణ, నీటి నాణ్యత పరిశీలన**

**సూర్య కరీంనగర్**
ప్రభుత్వ మహిళా కళాశాల (అటోనమస్) జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బి.ఎస్.సి లైఫ్ సైన్స్ విద్యార్థుల కోసం ఒక ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శనిగరం ప్రాజెక్ట్ జలవనరులలో నీటి నాణ్యత విశ్లేషణ తో పాటు, ఆల్గీ సేకరణ, వృక్షావరణ పరిశీలన చేశారు.ఫీల్డ్ విజిట్ ప్రారంభోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి ప్రారంభించి, విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న సూత్రాలను ప్రాక్టికల్‌గా ఫీల్డ్‌లో అధ్యయనం చేయడం ద్వారా శాస్త్రపరమైన అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అకాడమిక్ కోఆర్డినేటర్లు డా. నల్ల మనోజ్ కుమార్, డా. విద్య పర్యవేక్షించారు. పరీక్షల నియంత్రణా అధికారి డా. శ్రీనివాస్ రెడ్డి కూడా భాగస్వామి అయ్యారు, విజిట్‌లో భాగంగా విద్యార్థులు సమీపంలోని జలవనరుల



నుండి నీటి నమూనాలను సేకరించి వాటిపై విశ్లేషణ చేపట్టారు. ఇందులో పిహెచ్ విలువ, నీటి పారదర్శకత, కరిగిన ఆమ్లజని , కాఠిన్యం , ఖనిజాల శాతం వంటి అంశాలను పరిశీలించారు. నీటి నాణ్యత ద్వారా పర్యావరణ స్థితిని అంచనా వేసే విధానాన్ని విద్యార్థులు ఆచరణలో నేర్చుకున్నారు.అలాగే, చెరువులు, సరస్సుల నుండి వివిధ రకాల ఆల్గీ నమూనాలను సేకరించి, మైక్రోస్కోప్ ద్వారా వాటిని గమనించారు. విద్యార్థులు ఆల్గీ రకాలలో ఉండే వైవిధ్యం, వాటి పర్యావరణ ప్రాముఖ్యత, ఆహార గొలుసులో వాటి పాత్ర, పర్యావరణ సమతౌల్యంలో వాటి సహకారం గురించి వివరంగా అధ్యయనం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. దేవేందర్, రావలి కృష్ణ, డా. సుజాత అకంబరం, రేఖారాణి, ప్రియాంక, రమ్య, అతియా, మౌనిక పాల్గొని విద్యార్థులకు సూచనలు అందించారు. ఫీల్డ్ విజిట్ ద్వారా విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి, పరిశోధన దృక్పథం, పర్యావరణంపై బాధ్యత పెంపొందించుకోవడం ప్రధాన లక్ష్యమని అధ్యాపకులు తెలిపారు.విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా ప్రాక్టికల్ అనుభవం పొందడంతో పాటు, భవిష్యత్తులో శాస్త్రీయ పరిశోధనలకు ఉపయోగపడే అవగాహన సాధించారని తెలియజేశారు.

## ఐకెపి సీసీ మృతి కుటుంబానికి డి ఆర్ డి ఓ పరామర్శ

**సూర్య పెగడపల్లి**



రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించిన సెర్ప్ డి.ఆర్.డి.ఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ కొత్తూరి రవికుమార్ కుటుంబాన్ని మండలం లోని నామాపూర్ గ్రామంలో శుక్రవారం జగిత్యాల జిల్లా డిఆర్డిఓ. రఘువరన్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి,ఆర్థిక సాయం 30 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ సునీత , డిపిఎం నారాయణ, రమేష్, ఏపీ ఎం రవివర్మ, ఏపీవో అనిల్ , సీసీలు తిరుపతి, స్వామి, శశికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి విశ్వకర్మ కిట్ల పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

**సూర్య,రాయికల్**



రాయికల్ తపాలా కార్యాలయం లో సబ్ పోస్ట్ మాస్టర్ రాజు చేతులమీదుగా బీజేపీ నాయకులు వివిధ గ్రామాల లబ్ధిదారులకు విశ్వకర్మ కిట్లను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ కిట్ల పంపిణీ నిరుపేదలకు వరం లాంటిదని అన్నారు.ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ మధు,బిజెపి ప్రధాన కార్యదర్శి కూనారపు భూమేష్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్,బొడుగం శ్రీకాంత్ రెడ్డి, సుంటిగీకర్ రాము,అందె శంకర్,చింతల అజయ్, గట్టుపెల్లి రవి,లబ్ధిదారులు శ్రీరాముల రవీందర్, ఉరుమల్ల ప్రసాద్,ఉప్పుల బ్రహ్మచారి,సింహరాజు తిరుపతి,గన్నవరం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ, డిఎస్పీ కోత్వాల్ రమేష్ ఆదేశాల మేరకు శుక్రవారం కరీంనగర్‌లోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల, మంకమ్మ తోటలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 400 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సైబర్ క్రైమ్ సిబ్బంది ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ స్కామ్‌లు, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్, OTPమోసాలు, ఆధార్, పాన్ కార్డుల దుర్వినియోగం, APK ఫైల్ స్కామ్‌లు, ఫిషింగ్, సోషల్ మీడియా మోసాలు వంటి విభిన్న సైబర్ మోసాలపై విద్యార్థులకు వివరణాత్మకంగా తర్ఫీదు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ , సిబ్బంది వేణు, అరుణ్ , వసీం అక్రమ్, మాధవి పాల్గొన్నారు..ఆల్ఫోర్స్ అకాడమీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ కోత్వాల్ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, ఇది 24 గంటలు అందుబాటులో ఉంటుందని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.సైబర్ క్రైమ్ లాంటి అవగాహన కార్యక్రమం మీ ప్రాంతంలో కావాలనుకుంటే 8712665866 నంబర్‌కు కాల్ చేయవచ్చు లేదా నేరుగా కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ లలో భాగంగా ఈ నెల 15,16వ తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ దోస్త్ కోఆర్డినేటర్ చంద్రయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. బి ఏ ఇంగ్లీష్ మీడియం లో 3, బిఎస్సి ఫిజికల్ సైన్స్ లో 7, బిఎస్సి లైఫ్ సైన్స్ లో 6, బీకాం కంప్యూటర్ అప్లికేషన్ లో 5, బీఏ ఉర్దూ మీడియం లో 29 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి కలిగిన అర్హులైన విద్యార్థులు తగిన ధ్రువపత్రాలతో, 15వ తేదీన కళాశాల కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ...

## - టెంకాయ కొట్టి పనులు ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు

సూర్య కోరుట్ల టౌన్



కోరుట్ల పట్టణంలోని గంగంపేట (కాగజ్ పుర) 17వ వార్డ్ ఉర్దూ మీడియం పాఠశాలకు అదనపు తరగతి గదుల నిర్మాణం బాత్రూం టాయిలెట్స్ ఇతర అభివృద్ధి పనుల కోసం స్పెషల్ డెవలప్మెంట్ నిధుల నుండి 49 లక్షల రూపాయల మంజూరు చేయించారు.అందుకు సంబంధించిన అభివృద్ధి పనులను శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు.అనంతరం జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ విద్యా వైద్యం క్రీడల పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని అందులో భాగంగానే విద్యార్థులకు సౌకర్యంగా ఉండేందుకు అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేపట్టడం జరిగిందన్నారు. కోరుట్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే అది కేవలం స్వర్గీయ రత్నాకర్ రావు కృషి ఫలితమేనని అన్నారు.గడిచిన పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమ న్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోరుట్ల పట్టణానికి కేవలం 70 ఇండ్లు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని అది కూడా కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే కట్టబెట్టార న్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ఏర్పడిన తర్వాత కోరుట్ల పట్టణానికి 502 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు ఎవరు త్వరగా చేపడితే వారికి పదివేల రూపాయలు బహుమతిగా అందజేస్తా నని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే గరీబోళ్ల పార్టీ అని అన్నారు.గడచిన 20 నెలల వ్యవధిలో కోరుట్ల నియోజకవర్గానికి ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు నాలుగు కోట్ల రూపాయలు అనారోగ్య సమస్యల వల్ల బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్యానికి అయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరిగింద న్నారు.కావున విద్యార్థులకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్,17వ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఆర్ అక్బర్, సోగ్రాబి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు,ఉర్దూ మీడియం పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు స్థానిక మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరత లేకుండా అందజేయాలి బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

ఎండపల్లి సూర్య

ఎండపల్లి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రాజారాం పల్లి వివేకానంద కూడలి వద్ద రాష్ట్ర రహదారి పైన రైతులతో యూరియా కోసం రైతు మహాధర్నా నిర్వహించడం జరిగింది , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే రైతులకు సరిపడా యూరియా అందించాలని, రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం నిర్లక్ష్యం కారణంగానే రైతులకు యూరియా తిప్పలు వచ్చాయని వారు పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు ఎండపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రావు హన్మంతరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జిట్టవేణి రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల సాగర్ యాదవ్, బి ఎం ఎస్ మండల అధ్యక్షులు సిగిరి ఆనంద్,మండల ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం, ఆకుల మధుసూదన్, వ్యాల పున్నమిరెడ్డి, వేనంక మహేందర్, మండల ప్రధాన కార్యదర్శులు మేడిపల్లి రాజశేఖర్, మంచికట్ల రవి, మండల కార్యదర్శులు మామిడిపల్లి రమేష్, పొన్నం కిరణ్, బీజేవైఎం మాజీ అధ్యక్షులు తిరుమల ప్రమోద్, వివిధ మోర్చాల మండల నాయకులు, శక్తికేంద్రం ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

## శ్రీ సత్య సాయిబాబా చిత్రపటాన్ని జువ్వాడి కృష్ణారావుకు అందజేసిన సత్య సాయిబాబా సేవ ట్రస్ట్ సభ్యులు

సూర్య కోరుట్ల టౌన్



శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకల సందర్భంగా ఇంటింటా సాయి ప్రతి ఇంటా సాయి అనే కార్యక్రమంలో భాగంగ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు కు శ్రీ సత్యసాయిబాబా చిత్రపటాన్ని శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ కోరుట్ల మేనేజింగ్ ట్రస్టీ చింత అశోక్,కోశాధికారి గుండేటి ఆనంద్,ప్రచార కార్యదర్శి చింత రూపలత,జీవిత ట్రస్టీస్ దర్శనాల ఆనంద్,భీమనాతి వంశీధర్,మచ్చ మధు సాయి భక్తులు గుండేటి ప్రమీల శారద లు సత్య సాయిబాబా చిత్రపటాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు శ్రీ సత్య సాయి బోధనలు ప్రజలకు చాలా చేరువయ్యాయని మత సామరస్యానికి సేవా కార్యక్రమాలు చేయటానికి ప్రోత్సాహించ బడుచున్నాయని కొనియాడారు.

## స్కాలర్షిప్ ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థి హక్కు

### - ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు

సూర్య కరీంనగర్

పెండింగ్ లో ఉన్న 8700 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని విద్యా శాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ చౌక్ నుండి ర్యాలీతో ప్రారంభమై కలెక్టరేట్ ముట్టడి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యమాల ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేస్తే తెలంగాణ సాధించుకున్నాం. సహకారమైన తెలంగాణలో 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమై విద్యార్థులంతా చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి నియంత పాలనను చరమగీతం పాడి కాంగ్రెస్ గవర్నమెంట్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల హామీలు హామీలుగానే మిగిలిపోయినీ ఆరోపించారు. విద్యార్థులకు లికాంగ్రెస్ హస్తం అభయహస్తం కాదు... కబంధ హస్తమనిలి ప్రభుత్వం మొండి చేయి చూపించిందనీ తెలియజేశారు. విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయని ఉన్నత విద్యలకు వెళ్తామనే ఆశలతో ఆకాంక్షలతో చదువుకుంటూ ఉంటే విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్ర పూరిత చర్యకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చెప్పింది.ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యాలు ఫీజులు రాలేదని మూసి వేసుకుంటూ ఉంటే విద్యార్థుల జీవితాలు రోడ్డు పాలవుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు. స్వయాన కళాశాల యాజమాన్యాల రోడ్లమీదకు వచ్చి ఉద్యమాలు చేస్తూ ఉంటే ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తూ నామమాత్రపు ప్రకటనలు చేస్తూ జీవోలు జారీ చేస్తూ కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ము కాస్తుందని తెలిపారు.ఇకనైన రాష్ట్ర ప్రభుత్వం8700 కోట్లను మొండివైఖరు మానుకొని విద్యార్థుల జీవితాలను దృష్టిలో పెట్టుకొని పెండింగ్లో ఉన్న ఫీజులను బకాయిలను విడుదల చేయకపోతే తప్పకుండా సెక్రెటరీ ముట్టడించి తీరుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విగ్నేష్, నగర కార్యదర్శి చిప్ప యోగేష్, భామండ్ల నందు, జోనల్ ఇన్చార్జులు ఆకాష్, హరీష్, ప్రశాంత్, సుధీర్ సింగ్,అశ్విని,అభినయ్ పావని అక్షయ అక్షిత విష్ణు నాగరాజు స్ఫూర్తిగా గాయత్రి వంశీ జమ్మికుంట చరణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మొహ్మద్ యూసఫ్ కుటుంబానికి పరామర్శ

సూర్య వేములవాడ



వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి "మొహ్మద్ యూసఫ్" కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్, గుడిసె దేవరాజు,శీలం విజయ్ యాదవ్, ఉమర్, షరీఫ్ తదితరులు ఉన్నారు.



## సిరిసిల్లలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

సూర్య సిరిసిల్ల టౌన్

మహమ్మద్ ప్రవక్త 1500 జన్మదిన వేడుకలను సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శు క్రవారం సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఉదయం జామే మజీద్ నుండి సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్ మిదుగా అంబేద్కర్ చౌక్ కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.మధ్యాహ్నం జామే మజీద్ నుండి పెద్ద బజారు,పాత బస్టాండ్,గాంధీ చౌక్ మిదుగా హజ్రత్ సయ్యద్ షావలి వరకు కాలినడకన ర్యాలీగా వెళ్లారు.అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఖీర్ ఫాతిహా చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ,ఎండి సలీం,ఎండి సత్తార్ మాట్లా డుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని సమస్త మానవాళి శాంతి కోసం మహమ్మద్ ప్రవక్త తన ప్రవచ నాలని బోధించాలని అన్నారు.కులమత బేధాలు లేకుండా అందరితో ప్రేమతో ఉండాలని తోచిన సహాయాన్ని తోటి వారికి అందించాలని మహమ్మద్ ప్రవక్త సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ యూసుఫ్,మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి రఫిక్,అధ్యక్షుడు సయ్యద్ సమద్,సాదిక్,జాంగిర్ , రియాజ్, ఫయాజ్, అంజాద్,షాదాబ్,చాంద్,వాజిద్, సలీం,సోను,అఫ్రోజ్,సమీర్,పట్టణ ముస్లిం సోదరు లు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించడమే అంతిమ లక్ష్యం

### - మెట్ పల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్

సూర్య కోరుట్ల టౌన్.



వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించడమే అంతిమ లక్ష్యంగా పెట్టుకొని అంకిత భావంతో పని చేస్తున్నామని విద్యుత్ శాఖ మెట్ పల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ అన్నారు. కథలాపూర్ సెక్షన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం విద్యుత్ మెట్ పల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ పరిశీలించారు.ఇందులో భాగంగా కథలాపూర్ మండలం భూషణరావుపేట,బొమ్మెన సబ్స్టేషన్లలో నూతన వీసీబీ బ్రేకర్ల పనులు,సబ్స్టేషన్లో వల్లరబుల్ లోకేషన్లలో జరుగుతున్న రెక్టిఫికేషన్ పనులనుతనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెట్ పల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ మాట్లాడుతూ బ్రేకర్ పనులను వారంలోగా పూర్తి చేసి,వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరాను అందుబాటు లోకి తీసుకు వచ్చేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ కోరుట్ల రూరల్ ఏడీఇ రఘుపతి,కథలాపూర్ ఏఇ దివాకర్,కథలాపూర్ సబ్ఇంజనీర్ నవీన్, కోరుట్ల రూరల్ సబ్ ఇంజనీర్ దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

## హుజురాబాద్ సమగ్ర అభివృద్ధికి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

సూర్య హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలో కురిసిన వర్షాలతో నష్టపోయిన ప్రాంతాల అభివృద్ధి కోసం, ఇతర అభివృద్ధి పనుల విషయంపై శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నష్టాన్ని అంచనా వేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా ఉండేందుకు ఎలాంటి కార్యక్రమాలు చేపడితే బాగుంటుందో అధికారులు ఆలోచించి ఒక ప్రణాళిక రూపొందించాలని అన్నారు. హుజురాబాద్ పట్టణంలో కోతుల బెడద తో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అనేక మంది గాయపడుతున్నారని, కోతుల నివారణకు చర్యలు చేపట్టాలి అని అన్నారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిష్పక్షపాతంగా జరగాలని, నిజమైన పేదలు లబ్ధి పొందాలన్నారు. రాబోయే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ కేంద్రాల వద్ద మహిళలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కనివిని ఎరుగని రీతిలో దసరా పండుగ నిర్వహించాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, టిపిఓ అశ్విని గాంధీ, ఏఈ సుధాకర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అట్టహాసంగా సిఈఆర్ క్లబ్ ఫ్యామిలీ డే వేడుకలు

**సూర్య-గోదావరిఖని:** కాలరీ ఎంప్లాయిస్ రిక్రియేషన్ (సిఈఆర్) క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో 'ఫ్యామిలీ డే' వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్, సిఈఆర్ క్లబ్ అధ్యక్షులు డి.లలిత్ కుమార్, ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సిఈఆర్ క్లబ్ లో వివిధ బొగ్గు గనులు, డిపార్ట్ మెంట్ల లలో పనిచేస్తూ క్లబ్ లో సభ్యత్వం కలిగిన కార్మికులు, మహిళా కార్మికులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులకు, లక్కీడిప్ పాల్గొని గెలుపొందిన వారికి జిఎం,



ఇతర అతిథులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సిఈఆర్ క్లబ్ లో సభ్యత్వం పొందిన కార్మికులు, వారి కుటుంబాల మానసికోల్లాసానికి ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల మధ్య ఐకమత్యం, ఆత్మ స్థైర్యం పెంపొందించుటకు మానసిక పరివర్తనకు ఈ వేడుకలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇంకా ఈ వేడుకల్లో ఏరియా ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎల్.రమేష్, ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోషం, క్లబ్ సెక్రటరీ, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, సిఎంఓఐ ప్రతినిధి పెరుమల శ్రీనివాస్, సిఈఆర్ క్లబ్ సెక్రటరీ రఫీ, ఇతర అధికారులు బ్రహ్మాజీ, హనుమంత రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సామల సత్యనారాయణ తదితరులతో పాటు కార్మికులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్య కారణంతో యువకుడు ఆత్మహత్య

**సూర్య ఎండపల్లి / వెల్గటూర్**



వెల్గటూర్ మండలంలోని ముత్తునూరు గ్రామానికి చెందిన సంఘ శరత్ కుమార్(23) యువకుడు శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే ముత్తునూరు గ్రామానికి చెందిన సంఘ శరత్ కుమార్, చదువు డిగ్రీ మధ్యలో మానేసి గత సంవత్సరం క్రితం హార్వెస్టర్ నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడు, గత సంవత్సరం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవాడని హాస్పిటల్ చికిత్స పొందుతు మాత్రలు వాడుతున్న వ్యాధి తగ్గపోవడంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం వారి ఇంట్లో రేకుల పైకప్పుకు చీరతో ఉరి వేసుకుని చనిపోయాడని మృతుడి తల్లి సంఘ రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.



# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

**సూర్య కరీంనగర్**

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (%ఙాజ%), ద్వారా డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మహిళల కోసం ఉచితగా " కుట్టు శిక్షణా కార్యక్రమం" కరీంనగర్ పట్టణంలో రెండవ బ్యాచ్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. పలువురు నిరుపేద 18 మంది మహిళలును ఎంపికచేశారు. వీరికి నెల రోజుల పాటు ఉచితగా కుట్టు శిక్షణ ఇవ్వను న్నారు.ఈ శిక్షణ ప్రోగ్రాం ప్రారంభ వేడుకలో ఫౌండేషన్ చైర్మన్ డా. బి.ఎన్. రావు, డా. ఎండీ అలీం, డా.శ్రీరాం కిషన్, నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ జి రమేష్, నాక్ సిబ్బంది పాల్గొన్నారు. ట్రైనింగ్ పూర్తిచేసిన అభ్యర్థులకు ప్రామాణిక శిక్షణా సర్టిఫికేట్ లు పంపిణీ చేయబడతాయి. ప్రస్తుతం నాక్ ద్వారా, బి యన్ రావు ఫౌండేషన్ సౌజన్యంతో మల్యాల్, హుజురాబాద్, సిరిసిల్ల, కరీంనగర్ పట్టణాలలో 15 మంది చొప్పున శిక్షణ పొందుతున్నారు. పేద నిరుపేద కుటుంబాలకి అందగా నిలవాల నే లక్ష్యం లో బాగంగా ఈ శిక్షణ పేద కుటుంబాలకు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో మరిన్ని శిక్షణా కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు.



## ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రణవ్ బాబు

**సూర్య హుజురాబాద్**

ఈనెల సెప్టెంబర్ 19 నుంచి 21 వరకు హైదరాబాద్ లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు తమ ఫోటోల ద్వారా జీవితంలోని మర్చిపోలేని ఘట్టాలను మనకు గుర్తించే విధంగా చేయడమే కాకుండా ప్రకృతిలోని అనేక సుందర దృశ్యాలను కళ్ళకు కట్టినట్లు ఫోటోల ద్వారా చూపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘ నాయకులు మాచర్ల రాజు, తలకొక్కుల హరి ప్రసాద్, రవీందర్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం పెట్రోల్ డబ్బాతో రైతు నిరసన

**సూర్య కోనరావుపేట**



నెల రోజుల నుండి తిరుగుతున్న ఒక్క యూరియా బస్తా దొరకడం లేదని నాకు యూరియా బస్తా ఇవ్వాలని ఓ రైతు పెట్రోల్ డబ్బాతో నిరసనకు దిగాడు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో సింగిల్ విండో గోదాంలో శుక్రవారం యూరియా బస్తాలు పంపిణీ చేస్తుండగా పల్లిమక్త గ్రామానికి చెందిన జిన్న దుర్గయ్య అనే రైతు పెట్రోల్ డబ్బాతో గోదాం వద్దకు వచ్చి నిరసనకు దిగాడు. క్యూ లైన్లో ఉండగానే తనకు యూరియా బస్తా ఇవ్వాలని లేదంటే పెట్రోల్ పోసుకుంటానని, తనకు ఆరోగ్యం సరిగా లేదని నెల రోజులుగా చూస్తున్న ఒక బస్తా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేయడంతో పక్కనే ఉన్న రైతులు పెట్రోల్ డబ్బాను లాక్కున్నారు. ఇంతకుముందు రెండుసార్లు యూరియా పంపిణీ చేసిన క్యూ లైన్ లో ఆధార్ కార్డు పాస్ బుక్ పెట్టిన యూరియా లభించలేదని వాపోయాడు. యూరియా బస్తాలు ఇవ్వాలని నిరసన చేయడంతో సిబ్బంది దుర్గయ్య కు రెండు యూరియా బస్తాలు ఇచ్చి పంపించారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి, వెంకట్రావుపల్లి గ్రామాల్లో జయన్న పౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో హైదరాబాద్ కు చెందిన శంకర కంటి ఆసుపత్రి వైద్యులు 600 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 150 మందికి శస్త్ర చికిత్సలు అవసరం కావడంతో వారిని హైదరాబాదు ఆసుపత్రికి శస్త్ర చికిత్స నిమిత్తం తరలించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరితలు తెలిపారు.



## ఘనంగా గ్రామ దేవత ఆలయ వార్షికోత్సవం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో స్థానిక సాధు సజ్జనమండలి వారు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి స్థానిక బైండ్ల పూజారు లు గొట్టె మనోహర్, గొట్టె రామకృష్ణులు పూజలు నిర్వహించగా సాధు సజ్జన మండలి ఆధ్వర్యంలో భజన మండలి సభ్యులు ఆలపించిన అమ్మవారి పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, కార్యక్రమం నిర్వాహకులు పులి సత్యం, మర్రి శిరిడి మల్లేశం, మర్రి లక్ష్మయ్య, చిలుక త్రిభువన్, భజన కళాకారులు రాజూరి జనార్దన చారి, రాజూరి రాజయ్య, మేడిశెట్టి రాజు, దేవుడు మల్లేశం, రాజూరి రవీందర్, కత్తి శంకర్,రఘురాం, మేడిశెట్టి శ్రీహరి, మర్రి లక్ష్మన్,బాసెట్టి మౌలాయ, బాసెట్టి భాస్కర్, తిప్పని భూమేష్, చింతం వెంకటి, అరె వెంకటి, తిప్పని మీసేవ శీను, వేణు, మహిళలు, గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## 'బాధితురాలిని" పరామర్శించిన "జాడి బాల్ రెడ్డి"

**సూర్య రామడుగు**



కరీంనగర్ నగరంలోని రేకుర్తిలో 19 డివిజన్లోని బుడగ జంగాల కాలనీకి చెందిన పర్వతం కనుకవ్వ గుడిసె షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. గుడిసెతో పాటు వంట సామానులు తదితర వస్తువులు దగ్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి కనుకవ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగాజాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ కాలిపోయిన స్థితిని చూసి వారికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధికార అధినిధి గోదారి నరేష్ బూత్ అధ్యక్షులు అన్నాజి వినీత్ పాల్గొన్నారు.

## తప్పు ఆపరేటర్‌ది - శిక్ష మాత్రం రైతుదే!

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్ చేసిన నిర్లక్ష్యం ఓ మహిళా రైతు జీవితాన్ని చీకటిలోకి నెట్టింది.మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గడ్డం భారతి జూన్ నెలలో తన భూమి పట్టా కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అయితే ఆ ప్రక్రియలో ఆపరేటర్ డాకుమెంట్స్ లో ఘోర తప్పిదం చేస్తూ, భర్త పేరు స్థానంలో కూడా భార్య పేరు గడ్డం భారతి గా నమోదు చేశాడు. ఫలితంగా కొత్తగా వచ్చిన పాస్‌బుక్ తప్పుగా జారీ అయింది.తప్పును వెంటనే ఆపరేటర్ దృష్టికి తీసుకెళ్లగా తప్పకుండా సరిచేస్తా అని హామీ ఇచ్చినా ఇప్పటివరకు సరిచేయలేదు. మూడు నెలలు గడిచినా లోపం సరిదిద్దకపోవడంతో రైతు బీమా, పీఎం కిసాన్, రైతుబంధు వంటి ప్రభుత్వ పథకాలు రాలేదు.నా తప్పు లేకపోయినా, ఆపరేటర్ నిర్లక్ష్యం వల్ల నేను నష్టపోతున్నాను. వెంటనే నా పాస్‌బుక్ సరిచేయాలని అధికారులను వేడుకుంటున్నాను. అంటూ గడ్డం భారతి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిర్లక్ష్యానికి పాల్పడిన ఆపరేటర్‌పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ లో జోష్... బీఆర్ఎస్ కు షాక్

**- కాంగ్రెస్ లో చేరిన సింగిల్ విండో చైర్మన్**

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మాజీ జడ్పిటిసి, సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మండలంలో బీఆర్ఎస్ కు షాక్ తగిలింది. బండ నరసయ్య గత 25 ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ జెడ్పిటిసిగా పనిచేశాడు. ప్రస్తుతం కోనరావుపేట మండల కేంద్రంలోని సింగిల్ విండో చైర్మన్ గా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో గురువారం వట్టిమల్ల మాజీ సర్పంచ్ దర్పనాల శంకరయ్య తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నాడని వారి నాయకత్వంలో పనిచేసే ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, పుంగం గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణులకు అందుబాటులో సర్కార్ వైద్యం

## - పర్లపల్లిలో పల్లె దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**

గ్రామీణ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన ను ఆయన ప్రారంభించించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తేవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను నెలకొల్పుతోందన్నారు. ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలతోపాటు ఆరోగ్య ఉపకేంద్రాల్లోనూ పూర్తిస్థాయిలో మందులు, వైద్య పరికరాలను అందుబాటులో ఉంచుతున్నామని ఆయన చెప్పారు. ఫలితంగా ప్రజలు ఉచితంగా వైద్య




సేవలు పొందుతున్నారన్నారు. ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించకుండా సర్కారు దవాఖానాల్లో వైద్య సేవలను పొందాలని ఆయన కోరారు.

### - కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణగౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, అనభేరి రాధాకిషన్ రావు, పోలు రాము, రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, కొండల్ రావు, బి,కొండయ్య గౌడ్, గోగూరి నర్సింహారెడ్డి, రెడ్డిగాని రాజు, రాములు యాదవ్, బండారుపెల్లి లక్ష్మణ్, కొత్త రాజిరెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, కె.సంపత్, వినోద్ కుమార్, లింగయ్య, యాదగిరి, ముత్యాల సంపత్, ఆశిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు అండగా సర్దార్ రవీందర్ సింగ్

### - కామారెడ్డి జిల్లాలోని గురుద్వారకు 50 వేల ఆర్థిక సహాయం

### - వరద బీభత్సానికి గురైన బాధితులకు చెక్కులు పంపిణీ

**సూర్య కరీంనగర్**

బీదర్ నానక్ గురుద్వారా కమిటీ కీలక నిర్ణయం మేరకు నేడు ఇటీవలే తెలంగాణ రాష్ట్రంలో వరద బీభత్సానికి గురైన కామారెడ్డి జిల్లాలోని బాధితులకు మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆర్థిక సహాయ చెక్కును స్వయంగా అందజేసినారు. ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ బీదర్ గురునానక్ గురుద్వారా కమిటీ వారు ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు . వరద బీభత్సానికి గురైన బాధితులకు సహాయార్థం కోసం తెలంగాణ రాష్ట్రంలోనీ కామారెడ్డి జిల్లాలో వరద బాధితులకు చెక్కులను అందజేసి ఆర్థిక సహాయం అందించామని సర్దార్ రవీందర్ సింగ్ పేర్కొన్నారు . బాధితులకు అండగా ఎల్లవేళలా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్బీర్ సింగ్ సందు , కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ టైనీటాట్స్ విద్యార్థులు SGF రాష్ట్ర అథ్లెటిక్స్‌కు ఎంపిక

**సూర్య కరీంనగర్**



స్థానిక అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాల విద్యార్థులు SGF రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక ప్రాంగణంలో జరిగిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల క్రీడారంగ నైపుణ్యాన్ని అభినందిస్తూ శిక్షణ, ప్రోత్సాహం అందించడం ద్వారా విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. తాజా విజయాల్లో సిహెచ్ శ్రేయన్స్ వర్మ (9వ తరగతి, అండర్ 14 %-% బంగారు పతకం), పి. ఆరాధ్య (8వ తరగతి, అండర్ 14 %-% రజత పతకం), ఎస్ వైష్విక్ (10వ తరగతి, అండర్ 17 %-% రజత పతకం) ముఖ్యంగా నిలిచారు. విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు,అర్హత పత్రాలు అందజేయబడిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గామాత నవరాత్రోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహిద్దాం

### - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**



త్వరలో కరీంనగర్లో దుర్గాదేవి నవరాత్రోత్స వాలు, దసరా ఉత్సవాలను అందరం కలిసికట్టుగా ఉండి బ్రహ్మాండంగా నిర్వహిద్దామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో దుర్గాదేవి నవరాత్రోత్సవాలు.. దసరా వేడుకల నిర్వహణపై రాజేంద్రరావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ అనుబంధం సంఘాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు డివిజన్ అధ్యక్షులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ దసరా వేడుకల ఏర్పాట్లపై నాయకులతో రాజేంద్రరావు చర్చించారు. కరీంనగర్లో ఒకటి రెండు చోట్ల పెద్ద ఎత్తున దుర్గామాతను ప్రతిష్టించి వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని రాజేంద్రరావు పేర్కొన్నారు అదేవిధంగా బతుకమ్మ సంబురాలు దాండియా కార్యక్రమాన్ని మహిళలతో వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు ఇతర ముఖ్యులు కలిసికట్టుగా ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని రాజేంద్రరావు సూచించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు ఆకుల నర్సన్న, ఆకుల ప్రకాష్, ఆర్ష మల్లేశం, కోటగిరి భూమా గౌడ్, గంట శ్రీనివాస్ నాయకులు బొమ్మ ఈశ్వర్ గౌడ్, మూల రవీందర్ రెడ్డి పిట్టల రవీందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## షిరిడి సాయి సన్నిధిలో కరీంనగర్ భజన మండలి వారి భజన

**సూర్య కరీంనగర్**

అత్యంత మహిమాన్వితం కలిగిన భక్తుల పాలిట, నమ్ముకున్న వారి పాలిట కొంగుబంగారంగా వీరాజిల్లుతూ ఉన్న మహారాష్ట్రలోని శ్రీ షిరిడి సాయి సన్నిధానం నందు కరీంనగర్ కు చెందిన శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి 2 గంటలపాటు భజనలతో ...స్వామివారితో పాటు భక్తులందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు అయిన నలుమాచు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి చొప్పదండి నుండి 300 మంది సాయి డివోటీస్ షిరిడికి వెళ్లి శిరిడి సాయి సంస్థాన్ ట్రస్ట్ వారి ఆహ్వానం మేరకు పాల్గొని 950వ సత్సంగము భజన కార్యక్రమాన్ని సన్నిధానంలో నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలియజేస్తూ ..గత ఐదు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసంలో విధిగా షిరిడి కి వెళ్దామని అక్కడ సన్నిధానం నందు భజన పురవీధులలో అన్నార్తులకు బియ్యం, గోధుమలు పంపిణీ, బ్లాంకెట్ల పంపిణీ మరియు శ్రీ సాయినాథుని పల్లకి మహోత్సవాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నలుమాచు నలుమాచు చంద్రశేఖర్ రాణి దగ్గుల మధుసూదన్ శ్రీరాముల రాము, మిట్టపల్లి అంజన్న, కవిత, నలుమాచు మనోహర్ రాధా పల్లెల శ్రీనివాస్ దయాసాగర్, ఆర్ఎస్పి రెడ్డి, లక్ష్మణ్, పద్మా రెడ్డి, దండె లింగన్న లావణ్య కాస దేవరాజం దూస రాము పిట్టల లచ్చన్న దూస లక్ష్మీ నరసయ్య దూస రమేష్ జిల్లా జిల్లా కృష్ణమూర్తి కరుణ పిట్టల రఘు, విశ్వనాథుల శ్రీనివాస్ రామిడి శ్రీధర్ మమత ఏవీఎం మధు ఎల్లంకి అయోధ్య పద్మ వెలిచాల పద్మ పద్మిని తదితరులు 300 మంది పాల్గొన్నారు.

## వినాయక మంటపాన్ని కూల్చివేశారు...ఆగ్రహం వెలబుచ్చిన మహిళలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లద్నాపూర్ గ్రామంలో వినాయక మంటపాన్ని శుక్రవారం సింగరేణి సెక్యూరిటీ అధికారులు సిబ్బంది కూల్చి వేశారు. దళిత కాలనీలో ఉన్న ఈ మంటపాన్ని కూల్చివేయడం పై మహిళలు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా దేవుని మంటపాన్ని కూల్చివేశారని ఆరోపించారు.

## బిఆర్ఎస్ పార్టీకి పట్టిన పీడ పోయింది.

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య

**సూర్య కోనరావుపేట**



బిఆర్ఎస్ పార్టీ మారినంత మాత్రాన పార్టీ కి ఎలాంటి నష్టం లేదని, పార్టీని నమ్ముకున్న నాయకులకు భవిష్యత్తులో మంచి రోజులు తప్పక వస్తాయని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య స్పష్టం చేశారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ... 2001లో బిఆర్ఎస్ (అప్పుడు టిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో జడ్పిటిసి పదవి గెలుచుకున్న బండ నర్సయ్య పార్టీ నుంచి ఎన్నో పదవులు అనుభవించిన తర్వాత స్వలాభం కోసం కన్నతల్లి లాంటి పార్టీని వదిలి కాంగ్రెస్‌లో చేరడం బాధాకరమని విమర్శించారు. తన పదవిని కాపాడుకోవడానికే పార్టీ మారడం ప్రజాస్వామ్యానికి అన్యాయం అని దేవయ్య అభిప్రాయపడ్డారు. స్వలాభం కోసం పార్టీలు మారే గుంటనక్కలు బిఆర్ఎస్‌లో అవసరం లేదని, నిజాయితీగా పార్టీతో ఉన్న క్రమశిక్షణ గల నాయకులు, కార్యకర్తలకు మంచి భవిష్యత్తు తప్పక దక్కుతుందని అన్నారు. బండ నర్సయ్య పార్టీ నుంచివెళ్లిపోవడంతో బిఆర్ఎస్‌కు ఉన్న పీడ పోయిందని మండల అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ఈకార్యక్రమం లో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ సర్పంచుల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు, నాయకులు ప్రతాప్ రెడ్డి,సూర్య నాయక్, మహేందర్, మల్లేశం, రాజు, పర్శరాములు, ఎల్లయ్య, భూమయ్య, శ్రీనివాస్, శంకర్, శివతేజ రావు, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కరీంనగర్ నందు వివిధ డిగ్రీ కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్స్ ద్వారా నింపడానికి అవకాశం కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. బి.ఎ. ఇంగ్లీష్ మీడియంలో 16, బి.ఎ. తెలుగు మీడియంలో 47, బి.ఎ. ఉర్దూ మీడియంలో 29, బి.కాం. కంప్యూటర్ అప్లికేషన్స్ లో 6, బి.కాం. (బి.ఎఫ్.ఎస్.ఐ.) లో 36, బి.ఎస్సీ. లైఫ్ సైన్సులో 20, బి.ఎస్సీ. హెల్త్ కేర్ మేనేజ్మెంట్ లో 18, బి.ఎస్సీ. ఫిజికల్ సైన్సులో 8 ఖాళీలు ఉన్నాయన్నారు. అడ్మిషన్ పొందాలనుకుంటున్నవారు తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జెరాక్స్ కాపీలతో ఈనెల అనగా సెప్టెంబర్ 15వ తేదీన ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరు కావాలని తెలిపారు. స్పాట్ అడ్మిషన్స్ ద్వారా సీటు పొందిన వారికి ఎటువంటి స్కాలర్షిప్ రాదని, కళాశాల ఫీజు విద్యార్థినులే చెల్లించాలని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. వీణవంక సబ్ స్టేషన్ లోని వీణవంక, రామకృష్ణాపూర్, నర్సింగాపూర్, లక్ష్మక్క పల్లి, కనపర్తి, రెడ్డిపల్లి, శ్రీరాములపల్లి, అచ్చంపేట, కొత్తపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో, పోతిరెడ్డిపల్లి సబ్ స్టేషన్ లోని పోతిరెడ్డిపల్లి, హిమ్మత్ నగర్, కొండపాక గ్రామాలలోని ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, దీనికి ప్రజలు, రైతులు సహకరించాలని అధికారులు కోరారు.

## 35 ఎకరాలలో సింగరేణి ప్లాంటేషన్‌ను చెడగొడుతున్నారు

### - కాంట్రాక్టర్ ఆవేదన

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ అక్కేపల్లి గ్రామ ప్రాంతంలో 35 ఎకరాల్లో వేసిన ప్లాంటేషన్ ను పలువురు కావల్సుకోని చెడగొడుతున్నారని కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భూమిలో 23 వేల నీలగిరి మొక్కలు నాటారు. పశువులు రాకుండా ఉన్న కందకము కూడా వర్షానికి కూలిపోతున్నదన్నారు. చెట్ల కాపరి చెప్పిన కూడా వినడం లేదని, వారిని కూడా బెదిరిస్తున్నారని తెలిపారు. ఇక్కడ నువ్వు ఎందుకు ఉంటున్నావని బెదిరిస్తున్నారని తెలిపారు. కావున సింగరేణి యాజమాన్యం సంబంధిత వ్యక్తుల నుండి కాపాడి ప్లాంటేషన్ రక్షించాలని, మాకు బిల్లు ఇప్పించాలని కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో విద్య అభివృద్ధికి నిరంతర కృషి.

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్.

### - 20 లక్షల తో పాఠశాల గదులకు భూమి పూజ, నూతన లైబ్రరీ ప్రారంభం

**సూర్య జగిత్యాల**

రాష్ట్రంలో విద్యారంగంలో మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణ 12వ వార్డు లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 20 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, 11వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రాన్ని ఎఫ్ ఆర్ బి ఎం నిధులు 30వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారని



తెలిపారు.గత ప్రభుత్వంలో మంజూరైన మెడికల్ కళాశాలలో లేడీస్ హాస్టల్ పనులు జరుగుతున్నాయన్నారు. గొల్లపెల్లి సోషల్ వెల్ ఫేర్ డిగ్రీ కళాశాల ను పునః ప్రారంభం చేయటం జరిగిందనీ, బీద మధ్యతరగతి పిల్లలకు చాలా ఉపయోగ పడుతుందన్నారు. టి ఆర్ నగర్ వద్ద ఏ టి సి కేంద్రం నిర్మాణం పూర్తి అయిందనీ ఇది వృత్తి విద్య విద్యార్థులకు చాలా ఉపయోగం కానుంది అన్నారు. లైబ్రరీకి పుస్తకాలు,పేపర్ లు ఇతర సామాగ్రికి ఇవ్వడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా జగిత్యాల పట్టణానికి అత్యధిక నిధులు మంజూరు చేయటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ స్పందన, డి ఈ ఆనంద్, ఎ ఈ అనిల్, ధనుంజయ్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగ భూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బాలే శంకర్,మాజీ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ సద్వినియోగం చేసుకోండి

### - ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సుల లో నిరుద్యోగ మహిళలకు ఇస్తు న్న ఉచిత శిక్షణను సద్విని యోగం చేసుకోవాలని రామగు ండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకర రావు అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ, రత్నాపూర్, ఆదివారం పేట, లద్నాపూర్ గ్రామాల్లో నిర్వహించినటువంటి టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైని ంగ్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు తెలంగాణ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయం, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కమ్యూనిటీ హాల్ నందు 183 మంది శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. రాత పరీక్షకు హాజరైన అభ్యర్థులకు ప్రశ్న పత్రాలను అందజేసి ప్రారంభించారు.తదుపరి పరీక్షలను రామగుండం-3 సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి- సుధాకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ విభాగాలలో నిర్వహించిన ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు హాజరైన వారు శిక్షణకే పరిమితం కాకుండా రోజూ సాధన చేసి ప్రస్తుతం ఉన్న మార్కెట్ లో పోటీ పడే విధంగా మరింత నైపుణ్యాన్ని సంపాదించాలన్నారు. అంతేకాకుండా కొంతమంది ఒక యూనిట్ గా ఏర్పడి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేసి ఆర్థికంగా బలపడాలన్నారు.భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో పాటు పరిసర గ్రామాల నిరుద్యోగ యువత కోసం ఎన్నో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, హైదరాబాద్ విభాగం సింగరేణి సేవా సమితి కో-ఆర్డినేటర్ డి.ఎస్.శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతినిధి రాజశేఖర్, సేవా కార్యదర్శి ఆర్.ఉమదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ తో పాటు పర్సనల్ విభాగం సిబ్బంది, సేవా సభ్యులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 పర్చేస్ ఆఫీసర్ గా రాజా రవి చరణ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పర్చేస్ ఆఫీసర్గా వి.రాజారవి చరణ్ నియమితులయ్యారు. శుక్రవారం జిఎం నరేంద్ర సుధాకరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి విధులలో చేరారు. ఈయన శ్రీరాంపూర్ డివిజన్ ఆర్ కె-7 ఇంక్లైన్ నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పర్చేస్ ఆఫీసర్ గా పనిచేసిన నాగేశ్వరరావు ను ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ కు బదిలీ అయ్యారు.



## రోడ్డు భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు

### - వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్

### - డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు జరిమానా

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, 130 మంది మందు బాబులు పట్టు బడ్డారు. వారిని వేములవాడ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 130 మందిలో 70 మంది ద్విచక వాహనదారులకు ఒక్కొక్కరికి 2000 రూపాయలు,30 మంది ద్విచక్ర వాహనదారులకు 5000, 30 మంది టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులకు 10,000 రూపాయల జరిమా నాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకె ప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుత ందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం

**సూర్య, హుజూరాబాద్**



అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు నిర్వహించుకోవడానికి డబ్బు లేక ఇబ్బంది పడుతున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన చిరు ఉద్యోగి చెనుమల్ల ప్రసాద్ బాబు కు శుక్రవారం గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ చైర్మన్ జి. జగదీశ్వర 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ప్రసాద్ బాబు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. ఆయన వైద్య చికిత్స నిమిత్తం ఈ సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో మునిగంటి రవీందర్, తులసి లక్ష్మణ మూర్తి పాల్గొన్నారు.

## ప్రారంభమైన బొడ్డెమ్మ వేడుకలు

**సూర్య, వీణవంక**



తెలంగాణ సంస్కృతిలో ఒక భాగమైన ఒక పండుగ బొడ్డెమ్మ పండుగ. ఈ పండుగ ప్రత్యేకంగా బాలికల కోసం నిర్వహించ బడుతుంది. మట్టితో చేసిన బొడ్డెమ్మను పూలతో అలంకరించి, పాటలు పాడుతూ, ఆటలాడుతూ మహిళలు, బాలికలు ఈ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. ఈ పండుగ భాద్రపద అమావాస్య రోజున ప్రారంభమై, పారే నీటిలో బొడ్డె మ్మను నిమజ్జనం చేసే వరకు కొనసాగుతుంది. శుక్రవారం ఈ బొడ్డెమ్మ వేడుక వీణవంక మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా ప్రారం భం కాగా మహిళలు ఎంతో శ్రద్ధతో బొడ్డెమ్మ వేడుకను జరుపుకు న్నారు. ఈ సందర్భంగా పిల్లలందరూ పొద్దున్నే సుచిగా శుభ్రంగా తయారై పాలు నీళ్లు పసుపు కుంకుమ పువ్వులు తీసుకొని పుట్ట దగ్గరికి వెళ్ళి పాలు నీళ్లు చల్లి పసుపు కుంకుమను సమర్పించి పూలతో పూజించి అలంకరించి పుట్టకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, పుట్ట మన్నును తవ్వుకొని తీసుకొస్తారు. ఒక చెక్క పీటపై మూడు లేదా ఐదు లేదా తొమ్మిది దొంతరలు (మెట్లు)గా బొడ్డెమ్మను తయారు చేసి ఎర్ర మట్టితో అలికి పసుపు కుంకుమలతో బొట్టు పెట్టి గన్నేరు రుద్రాక్ష కట్ల కాకర బీర బంతి జాజిపూలతో అలంకరించి పైన శిఖరం ప్రదేశంలో బియ్యంతో నిండిన కలశాన్ని పెట్టి కొత్త రవిక బట్టలు దానిపై ఉంచి తమలపాకులు, పసుపు గౌరమ్మను పెడతారు. నేలపైన అలికి ముగ్గులు పెట్టి బొడ్డెమ్మ పీఠను తెచ్చి ఆ ముగ్గుపై ఉంచి ప్రతిరోజు పిడికెడు బియ్యాన్ని తెచ్చి కలశంలో పోసి తెచ్చిన పసుపు కుంకుమలను వేసి పూలతో బొడ్డెమ్మను అలంకరించి పిల్లలందరూ చుట్టి చేరి ఆడుతూ పాడుతూ కోలాటాలు వేస్తూ భక్తిశ్రద్ధలతో బొడ్డెమ్మ పేరుతో పిలవబడే గౌరమ్మను భక్తితో పూజిస్తారు.

## గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### - టాస్కోఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్

### - పాన్ షాప్, కిరాణా షాప్ లలో పోలీస్ నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు

**సూర్య, వేములవాడ**



గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్ర యిస్తే కఠిన చర్యలు తప్పవని టాస్కోఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న ఉన్న పాన్ షాపులలో, కిరాణా షాప్ లలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,జిల్లాలో విన్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు ఆనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. అందువలన పట్టణ పరిధిలో ఉన్న పాన్ షాప్ లలో గంజాయి పదార్థాలను గుర్తించే జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలో గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద,పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## గజసింగవరంలో విద్యార్థులకు సైకిల్లు పంపిణి

### - సైకిళ్ళు పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

**సూర్య గంభీరావుపేట**



మోదీ కానుకగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం పురస్కరించుకొని గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 30 మంది పదో తరగతి విద్యార్థులకు సి ఎస్ ఆర్ నిధులతో సమకూర్చిన సైకిళ్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సంటి గంగారాం, ప్రధానోపాధ్యా యులు సమ్మయ్య బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్, మండల ప్రధాన కార్యదర్శిలు తొట్ల మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్, నాయకులు గంట అశోక్ డాక్టర్ సత్యనారా యణ రాజిరెడ్డి సర్వోత్తమ్ నాగరాజు గౌడ్ ఏలేందర్ రవీందర్ ప్రసాద్ మహేష్ యాదవ్ బాలరాజు సుధాకర్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనిలోకి చొరబడి చోరీకి ప్రయత్నించిన

# ఆ దొంగల ఆచూకీ ఎక్కడ...?

## - గతంలో కూడా ఇదే మార్గంలో అనేక దొంగతనాలు!

## - 'మామూలు' గా తీసుకుంటున్న సింగరేణి సెక్యూరిటీ అధికారులు

సూర్య-గోదావరిఖని

ఇక్కడి సింగరేణి కాలరీస్‌కు చెందిన జిడికె-2వ బొగ్గు గనిలోకి చొరబడి చోరీకి ప్రయత్నించిన దొంగలను పట్టుకోవడాన్ని సింగరేణి సెక్యూరిటీ అధికారులతో పాటు సివిల్ పోలీసులు సైతం 'మామూలు'గా తీసుకుంటున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇనుప సామాను, కాపర్ వైర్ కొనుగోలు చేసే కేంద్రాలు ఇబ్బడి ముబ్బడిగా ఉన్నాయి. ఈ కొనుగోలు కేంద్రాల్లో ఉదయం సమయం లో స్టాక్ ఫుల్ గా కనిపిస్తోంది. ఇక్కడి స్క్రాప్ దుకాణాలను పరిశీలిస్తే సాయంత్రం సమయంలో ఖాళీగా కనిపించే దుకాణం ఒక్కసారిగా తెల్లవారేసరికి ఇనుప సామానుతో నిండుగా ఉంటుంది. అంటే రాత్రి ఏదో మ్యాజిక్ జరుగుతుందనే విషయం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ప్రధానంగా ఇక్కడి స్క్రాప్ దుకాణాల యజమానులు సింగరేణికి సంబంధించిన ఇనుప సామాను, కాపర్ వైర్ ను మాత్రమే నమ్ముకుని దుకాణాలు నడిపిస్తున్నారు. వీరు వారానికి ఒకసారి పెద్ద మొత్తంలో ఇనుప సామాను, కాపర్ వైర్ ను సేకరించి హైదరాబాద్‌కు తరలించి లక్షల



రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఆరుగురు దొంగలు జిడికె-2 బొగ్గు గనిలోకి చొరబడి పెద్ద మొత్తంలో దొంగతనం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఒక కార్మికుడు వారిని చూసి అధికారులకు చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అయితే గతంలో అనేక పర్యాయాలు ఇదే దారిలో దొంగలు గని లోపలికి చొరబడి సంస్థకు చెందిన విలువైన సొత్తును అపహరించుకుపోయారనే వదంతులు సైతం లేకపోలేదు. ఆదివారం నాడు కూడా పెద్ద మొత్తంలో సొత్తు మాయం అయ్యింది అనే వదంతులు వెలువడుతున్నప్పటికీ, అధికారులు మాత్రం అలాంటిది ఏమీ లేదు అంటూ కప్పి పుచ్చుతున్నట్లు పలువురు భావిస్తున్నారు. సింగరేణి కి సంబంధించిన సొత్తు మాయం కావడం వెనుక సింగరేణి సెక్యూరిటీ అధికారుల, సిబ్బంది పాత్ర కచ్చితంగా ఉంటుందనే ఆరోపణలు సైతం బలంగా వెలువడుతున్నాయి. ఇటీవల కొంతమంది మహిళలు సెక్యూరిటీ అధికారికి స్క్రాప్ దుకాణాల్లో అక్రమంగా సింగరేణి సొత్తు ఉందనే సమాచారం ఇవ్వగా, అధికారులు అక్కడికి వెళ్లి చూసేసరికి ఎవరు ఉండకపోవడం చూస్తుంటే కిందిస్థాయి సిబ్బంది స్క్రాప్ దొంగలకు సహకరిస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతుంది. ఇటీవల సింగరేణి రామగుండం ఏరియా-2 వర్క్ షాప్ లో దాదాపు రూ.12 లక్షల విలువగల కాపర్ వైర్ చోరీకి గురైంది. ఈ వ్యవహారం ఆలస్యంగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది అంటే దొంగతనం జరిగే సమయంలో అక్కడ ఉన్నవారే స్క్రాప్ దొంగలకు సహకరించారనే అనుమానాలు వెలువడుతున్నాయి. అయితే కొంతమంది స్క్రాప్ దుకాణాల యజమానులే కొందరిని ముఠాగా ఏర్పాటు చేసి దొంగతనాలు చేపిస్తారని పలువురు బహిరంగంగా మాట్లాడుకోవడం కొసమెరుపు.

## అంకిత భావంతో పనిచేస్తే ఉత్తమ జిల్లా స్థాయి పురస్కారం

- మండల విద్యాధికారి సి హెచ్ శ్రీనివాస్ గౌడ్

సూర్య, ఇల్లంతకుంట



ఉపాధ్యాయులు అంకిత భావం తో పని చేస్తేనే గుర్తింపు పొందుతూ జిల్లా స్థాయి పురస్కారాలు పొందుతారని మండల విద్యాధికారి సిహెచ్. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలం లోని కందికట్కూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ రైలు బడి ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డికి గ్రామ కాలనీ వాసులు, తల్లిదండ్రులు కలిసి పాఠశాల ఆవరణలో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులసర్వతోముఖాభివృద్ధితో పాటు పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి పై ప్రశంసలు కురిపిస్తూ వారి కృషిని కొనియాడారు. జిల్లాస్థాయి పురస్కారం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మల్లికార్జున్, అశోక్, విజయ్, మల్లేష్, స్వామి, చంద్రశేఖర్, పరుశరాములు, శంకర్, తిరుపతి, గంగారామ్, హరిత, లాస్య, అర్చన, అంగన్వాడి టీచర్ లక్ష్మీ, ఉపాధ్యాయులు రాజు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఉచిత కంటి ఆపరేషన్ శిబిరంకు విశేష స్పందన

సూర్య వేములవాడ

వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో రేకుర్తి కంటి దవాఖాన వారి సహకారంతో మెగా ఉచిత కంటి ఆపరేషన్ శిబిరంను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో త్వరలో కొన్ని మెగా క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు నిర్వహించడానికి వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, త్వరలోనే హనుమాజీపేట గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తుందని వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. లింగంపల్లి గ్రామంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి దాదాపు 60 మంది వరకు పరీక్షలు నిర్వహించి, పదిమందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉన్నందున వారిని రేకుర్తి కంటి దావకానకు పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ తోట శేఖర్, ఆకుల శ్రీధర్,గోస్కుల రవి, నరేందర్, పసుల అంజయ్య, జంకె మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మోడీ కానుక

- సైకిల్ పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

సూర్య,ముస్తాబాద్



మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం చేపట్టగా మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 85 సైకిళ్ల పంపిణీ కార్యక్రమం బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి,బిజెపి మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి కలిసి పంపిణీ చేశారు.అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ...ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాలైక,ఆటోలు,బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజి రెడ్డి,ఎస్ఐ గణేష్,మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,మండల ప్రధాన కార్యదర్శులు గోపి, మహేశ్వరి బిజెపి సీనియర్ నాయకులు మీసా శంకర్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన ఐఎన్టీయూసీ ఆర్జీ-3, ఏపిఏ బ్రాంచ్ సెక్రటరీ సత్రం సమ్మయ్య తల్లి సత్రం లక్ష్మి దశదిన కర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుల అరెస్టు చేయడం బాధాకరం...

- కంచర్ల రవి గౌడ్

సూర్య సిరిసిల్ల టౌన్



హైకోర్టు తీర్పును అమలు చేయవలసిందేనని విద్యార్థి నాయకులు ఆందోళన చేస్తే అరెస్ట్ చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు.సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గతంలో నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షలను హైకోర్టు తీర్పును అమలు పరుస్తూ నైతిక బాధ్యతగా టీఎస్పీఎస్సీ ఛైర్మన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని,నిరుద్యోగుల కు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో అండగా నిలబడదామని అన్నారు.బీసీలను మోసం చేసే చరిత్ర అంటే కాంగ్రెస్ పార్టీదే నని ఆనాడు ఎలక్షన్ హామీలు ఏమైందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని కామారెడ్డిలో బీసీ మీటింగ్ పెడదామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఇచ్చిన హామీలపై శ్వేత పత్రం విడుదల చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ కే అఫ్రోజ్,కోడం వెంకటేష్, వేముల శ్రీకాంత్, మాలోత్ రాకేష్ నాయక్, లింగంపల్లి అభి, అందె సుదర్శన్, శ్రీకాంత్, హరీష్, జగన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

సూర్య, సెంటినరీ కాలనీ



కమాన్పూర్ మండలం స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని ఇస్లాం నగర్ లో నివసిస్తున్న లేట్ గొనెపోర్తిన్ కూతురు జేబా వివాహానికి రూ.2564/- ఆర్థికసాయం తో పాటు, ఓల్డ్ ఎస్సీ కాలనీలోని పేద కుటుంబానికి చెందిన వేల్పుల రాజమ్మ(70) ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్ కన్నూరి నగేష్, దేవునూరి చంద్రమౌళి, ఖాజా పాషా, తాజ్, మక్బూల్, సుద్దాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు షీ టీమ్స్ కృషి

- షీ టీమ్స్ ఏఎస్ఐలు బి. ప్రమీల, ఎం. వీరయ్యలు

సూర్య, ఇల్లంతకుంట




మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్‌ని సంప్రదించవచ్చని షీ టీమ్స్ ఏఎస్ఐలు బి. ప్రమీల, ఎం.వీరయ్యలు తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్ద లింగాపూర్,అనంతారం,వల్లంపట్ల, కందికట్కూరు గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు షీ టీమ్స్ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలుపాలి మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫోటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్,శ్రీలత, ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో షార్ట్ సర్క్యూట్

- తప్పిన పెనుప్రమాదం

సూర్య కోనరావుపేట

కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ రైతువేదికలో యూరియా పంపిణీ చేస్తున్న క్రమంలో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. కరెంటు బోర్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రైతులు అధికారులు ఆందోళన గురయ్యారు. వెంటనే స్పందించిన అధికారులు రైతులు మంటలు ఆర్పి వేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఓ పక్క రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతుంటే షార్ట్ సర్క్యూట్ వలన రైతులకు ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

### సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో

# యాజమాన్యం మొండి వైఖరి

- గత సమావేశాల్లో చర్చించిన అంశాలను పరిష్కరించడంలో కాలయాపన
- అందుకే స్ట్రక్చర్డ్ సమావేశాన్ని బహిష్కరించాం
- గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలంటూ తాము గుర్తింపు సంఘంగా ఎన్నికైన నాటి నుంచి డిమాండ్ చేస్తున్నప్పటికీ యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోందని ఏఐటియుసి అను బంధం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు శుక్రవారం హైదరా బాదులోని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడు తూ గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తరువాత ఏడాది కాలంలో రెండు మార్లు డైరెక్టర్ (పా )తో, ఒకసారి సీఅండ్ఎండితో సమావేశాలు జరిగినప్పటికీ ఆ సమావేశాల్లో ఇరు వర్గాలకు మధ్య జరిగిన ఒప్పందాలకు సంబంధించిన సర్క్యులర్ లను జారీ చేయకుండ కాలయాపన చేయడంతో శుక్రవారం సింగరేణి భవన్ లో జరిగిన స్ట్రక్చర్డ్ సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన స్ట్రక్చర్డ్ సమావేశాల్లో కార్మికులకు సంబంధించిన కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ ఆ ఒప్పందాలకు సంబంధించిన అంశాలను అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రధానంగా కార్మికుల స్వంత ఇంటి పథకంపై యాజమాన్యం వేసిన కమిటీ ఇంతవరకు ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదని, దీనిపై 2009 లో స్వంత ఇంటి పథకంపై యాజమాన్యం సర్క్యులర్ ఇచ్చినప్పటికీ



అనాడు కార్మికులు ఆసక్తి చూపలేదని, అప్పటి సర్క్యులర్ నే ఇప్పుడు అమలు చేయండి అంటే కాలయాపన చేయడం పట్ల సీతారామయ్య తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ బూచి చూపి బోర్డు ఆపడం సరికాదని, గతంలో మాదిరిగానే మెడికల్ బోర్డు పెట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణి లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి అందులో నుండి 35 శాతం వాటా ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగిందని, కానీ యాజమాన్యం ఇప్పటికీ లాభాలను ప్రకటించకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఇన్కమ్ టాక్స్ విషయంలో కోల్ ఇండియా మాదిరిగా పెర్క్ పై రికవరీ చేసిన వాటిని రిఫండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని, కార్మికులకు లాభాల్లో వాటా ఇస్తున్నాము కాబట్టి ఇవ్వలేమని యాజమాన్యం చెప్పడం సరి అయింది కాదని అన్నారు. సింగరేణి లో ఎన్నడూ లేని విధంగా ట్రాన్స్ఫర్ పాలసీ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని, అధికారులు ఇష్టం వచ్చినట్టు బదిలీలు చేయడం సరికాదని అన్నారు. ఈపి ఆపరేటర్ల ప్రమోషన్ ల విషయంలో డి నుండి సి, సి నుంచి బి క్యాటగిరికి మార్చేందుకు ఒప్పుకున్నా, సర్క్యులర్ జారీ చేయకుండా కాలయాపన చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. డిస్మిస్ కార్మికులకు మరొక్క మారు అవకాశం ఇవ్వాలని కోరగా నాన్చివేత ధోరణిని కొనసాగిస్తున్నారని, అన్ని క్యాడర్ స్కీం లను పరిష్కరించాలని డిమాండ్ చూస్తున్నప్పటికీ కనీస స్పందన లేదని సీతారామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మారుపేర్ల విషయం పైన యాజమాన్యం స్ట్రక్చర్డ్ సమావేశంలో అంగీకరించి, అడ్వకేట్ జనరల్ నుండి అభిప్రాయం రావాలని పేర్కొంటూ పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. 2018 నుండి పెండింగ్ లో ఉన్న, తిరస్కరించిన డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ 2024 సర్క్యులర్ ప్రకారం అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు పరిష్కరించాల్సి ఉండగా యాజమాన్యం ముందుగా వ్యవహరిస్తుందని అందుకే స్ట్రక్చర్డ్ సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ఇంకా కాలయాపన చేస్తే ఏఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని సీతారామయ్య హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, నాయకులు మిరియాల రంగయ్య, కె.సారయ్య, వై.వి.రావు. కె.వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, వంగ వెంకట్, మోటపలుకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### గుర్తింపు సంఘం ప్రతినిధులతో

# ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రతినిధులతో గురువారం జి.ఎం కార్యాలయం లో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా ఓసీపీ-1లో ఇ.పి ఫిట్టర్స్, ఎలక్ట్రిషన్ ఖాళీలను భర్తీ చేయడం, ఓ.సి.పి-1,ఓ.సి.పి-2 ప్రాజెక్ట్ లలో గ్రేడర్స్ సమస్యను తీర్చాలని, సిహెచ్ పి సైలో 1వ గేట్



వే బ్రిడ్జి నుండి 2వ గేట్ వరకు ప్రహరీ గోడ నిర్మించడం, సెంటినరీ కాలనీ క్వార్టర్స్ మరమ్మతులు చేయడం, జి.టి హాస్టల్లో మూడు రూములు ఉద్యోగుల కుటుంబాలకు కేటాయించడం, రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం లో వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయడం, పంచ్ ఎంట్రీ త్రీ సిమ్ వరకు త్రాగు నీరు అందించడం, ఓసీపీ-2 ఉపరితల గనిలో నూతన విశ్రాంతి గది, ల్యాంప్ రూమ్ ను నిర్మించడం అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావులు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రామ్ చందర్, డి.తిరుపతి రావు, రాఘవ, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకట రమణ, జంగేటి రాజశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్, అధికారులు ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, శ్రీనివాస్, ప్రవీణ్, విక్రమ్, సునీల్ ప్రసాద్, మేఘన, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టాటా బిల్డింగ్ ఇండియా వారిచే వ్యాసరచన పోటీల నిర్వహణ

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాటా బిల్డింగ్ ఇండియా వారిచే పాఠశాలలోని విద్యార్థులకు స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలో పాఠశాల నుండి 120 మంది విద్యార్థులు పాల్గొనగా 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు జూనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో టి. సూర్య తేజ (8వ తరగతి), ద్వితీయ స్థానంలో పి. భరత్ చంద్ర (7వ తరగతి), తృతీయ స్థానంలో ఈ. సాత్విక (6వ తరగతి) విజయం సాధించి



బహుమతులను గెలుచుకున్నారు. అలాగే సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి ఎం. రచన (9వ తరగతి), ద్వితీయ స్థానం ఎం. సహస్ర (9వ తరగతి), తృతీయ స్థానం ఈ. అభిరామ్ (10వ తరగతి) బహుమతులను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నస్మీన్ ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమిరెడ్డి, జి. అన్నపూర్ణ, డి. ఉమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య,ఇల్లంతకుంట**



సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం మానవ వనరుల కేంద్రం ఇల్లంతకుంటలో జరిగింది. ఈ సమావేశంలో ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి బోయినపల్లి మండలాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఇల్లంతకుంట మండలం రేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సింగిరెడ్డి వీరారెడ్డి,బోయినిపల్లి మండలం స్థంభంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన చంద్రమౌళి,తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ మండల ప్రాథమిక పాఠశాలకు చెందిన లత, అనంతగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవి విరమణ చేయబోతున్న అరుట్ల ప్రభాకర్ అనే ఉపాధ్యాయులను మూడు మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇల్లంతకుంట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రేమలత హాజరయ్యారు. వివిధ గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తి కలిగి ఉండడం క్రీడాకారుల లక్షణం

- మండల విద్యాధికారి రాఘవులు

**సూర్య,రాయికల్**



క్రీడా స్ఫూర్తి కలిగి ఉండడం ప్రతి క్రీడాకారునీ లక్షణం అని మండల విద్యాధికారి రాఘవులు అన్నారు. రాయికల్ మండల పాఠశాలల క్రీడల ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. గత మూడు రోజులుగా భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి పాఠశాలల అండర్ 14, అండర్ 17బాల బాలికల కబడ్డీ,ఖో ఖో,వాలీబాల్ క్రీడలు ముగిసయి ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ఆయన అందజేశారు. క్రీడాకారులకు బహుమతులు స్పాన్సర్డ్ చేసినటువంటి విజ్ఞం, వివేకవర్ధిని,గ్రీన్వుడ్,కృష్ణవేణి, విశ్వశాంతి,శ్రీ చక్ర పాఠశాలలు యాజమాన్యంను ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో భూపతి పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణి,క్రీడా సమైక్య మండల కన్వీనర్ క్రిష్ణ ప్రసాద్,ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు రాజిరెడ్డి,సత్యంగౌడ్, రాజేష్, పిడి, పీఈటీలు రాజగోపాల్,గంగాధర్,సుజాత, రమేష్,కిషోర్, గంగాధర్, ప్రతాప్, రాజ్ కుమార్, సుప్రియ,రవీష్,సత్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో సీలింగ్ ఫ్యాన్ అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి యువ బలగం సభ్యులు, ఓసిపీ-2 ప్రాజెక్ట్లో ఈపి ఆపరేటర్గా పనిచేస్తున్న గాండ్ల సతీష్ కుమార్తె గాండ్ల మహిర పుట్టిన రోజు సందర్భంగా నాగేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి స్కూల్లో చిన్నారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సీలింగ్ ఫ్యాన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం, సౌకర్యం కోసం ఇలాంటి చిన్న సహాయం చేయడం మనందరి బాధ్యత అని, అంగన్వాడీ స్కూల్స్ అభివృద్ధి చెందితేనే భవిష్యత్తు తరాలు బలంగా ఎదుగుతాయి అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సింగరేణి యువ బలగం చేసిన ఈ సదుపాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద సురేష్, పాశం శ్రీనివాస్,శ్రీకాంత్ రావు,కిరణ్,చిరంజీవి,రవి,సంతోష్,శ్రీనివాస్ రెడ్డి,సూర్య ప్రకాష్లు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల రాజయ్య పటేల్

**సూర్య జమ్మికుంట**



మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జమ్మి కుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఆకుల రాజయ్య పటేల్ను నియ మించారు. నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తమరావు పటేల్ అందించారు తెలంగాణ రాష్ట్రం లో మున్నూరు కాపుల ఐక్యత కోసం సంఘ ప్రతిష్ట కోసం కృషి చేయాలని రాజకీయాలకు అతీతంగా తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రయత్నం చేయాలని అప్పుడే మనం ఆర్థికంగా, రాజకీయంగా బలపడతామని పుట్టం పురుషోత్తమరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వతం సతీష్ పటేల్, కోశాధికారి కంచి సత్యనారాయణ పటేల్, హుజూరాబాద్ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్ పటేల్, కొలకాని రాజు పటేల్, ఆకుల పోచయ్య పటేల్, పొన్నగంటి రవి పిజెఆర్ పటేల్, ఆకుల తిరుపతి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పర్యటన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్ష ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా భారీ వర్షం మూలంగా ఇబ్బందులు పడ్డ మామిండ్ల వాడ, బుడగ జంగాల కాలనీ, రెడ్డి కాలనీ, జమ్మికుంట రోడ్డు, గాంధీనగర్ లలో ఆయన పర్యటించి భారీ వర్షం మూలంగా జరిగిన నష్ట పరిస్థితులను ఆయన ప్రత్యక్షంగా చూసి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పట్టణ శివారులో ఉన్న గుండ్ల చెరువులో నీటి మట్టాన్ని పరిశీలించారు. మోడల్ చెరువు ద్వారా వచ్చే నీటి వల్ల ఏఏ ప్రాంతాలు ఇబ్బందులు పడుతున్నాయో అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ఇండ్లలోకి వర్షం నీరు చేరడంతో తాము ఇబ్బంది పడ్డామని, మరోసారి ఇలాంటి పరిస్థితి రాకుండా చూడాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కోరారు. హుజురాబాద్ ప్రాంతంలో అధిక వర్షం పడ్డ సందర్భంలో మామిండ్లవాడ, ప్రతాప వాడ, యాదవ నగర్, బుడగ జంగాల కాలనీ, గాంధీ నగర్, రెడ్డి కాలనీలలో ఇండ్లలోకి నీరు వస్తాయని, ఈ ప్రాంతంలో మరోసారి ఇలా జరగకుండా చూడాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఇంత కాలం హుజురాబాద్ ప్రాంతంలో వర్షాపాతం సక్రమంగా కురవక పోవడం వల్ల రైతులు ఇబ్బంది పడ్డారని కానీ గురువారం రాత్రి భారీ వర్షం వల్ల ప్రజలు లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. వర్షం వల్ల ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. భారీ వర్షం కురిసిన వెంటనే హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఆర్డీవోను, తహశీల్దార్ ను మున్సిపల్ కమిషనర్‌లతో తాను మాట్లాడి పునరావాస చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. వర్షపు నీరు ఇళ్లలోకి రావడం వల్ల నష్టపోయిన పేదవారికి నిత్యవసర వస్తువులను అందించాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలిపారు. ప్రజలు అధైర్యపడవద్దని, తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారికి ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, మాజీ కౌన్సిలర్లు, అధికారులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కోరపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోరపల్లి గ్రామంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు పర్యవేక్షణలో డాక్టర్ బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 65 మంది గ్రామస్తులకి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 8 మంది జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రజలకి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే ల పై అవగాహన కల్పించారు. దోమల నివారణ, అవి కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకి అవగాహన కల్పించారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలురులో డాక్టర్ మహెూన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్ కుమార్, డాక్టర్ బిందు, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల, రజిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో కోర్టు ఏర్పాటు చేయాలని హైకోర్టు జడ్జికి వినతిపత్రం

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంటలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ కొద్ది రోజులుగా జమ్మికుంట ప్రాంతవాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం హైకోర్టు జడ్జికి వినతి పత్రం అందించారు. జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జ్యూడిషల్ మెజిస్ట్రేట్ కోర్టు సహా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అనుమతి కొరకు హుజురాబాద్ లో ఉన్న సెకండ్ అడిషనల్ కోర్టు ను జమ్మికుంటలో నెలకొల్పాలని హైకోర్టు న్యాయమూర్తి కరీంనగర్ జిల్లా పోర్టు పోలియో ఇన్చార్జి జడ్జి N.తుకారం జి కు హైకోర్టులో వారి చాంబర్లో జమ్మికుంట న్యాయవాదులు కలిసి వినతి పత్రం అందించారు. జమ్మికుంట ఇల్లంతకుంట, వీణవంక మండలలో దాదాపు 5000 పైగా కేసులు పెండింగ్ ఉన్నాయని తెలుపుతూ, ఈ ప్రాంతవాసులు హుజురాబాద్ వరకు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని ఇది ప్రజల ఆకాంక్ష,అని తెలిపారు ప్రజలు రాజకీయ నాయకులు మేధావులు సామాజిక వ్యక్తులు, అందరూ ఇక్కడ జమ్మికుంటలో కోర్టు నెలకొల్పాలని ఆశిస్తున్నారని జడ్జి కి విన్నవించారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగల పవన్ కుమార్, ఏబూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు,మొలుగూరి సదయ్య, బార్ అసోసియేషన్ హుజురాబాద్ వైస్ ప్రెసిడెంట్ నూతల శ్రీనివాస్, రావికంటి మధుబాబు, గుండ వరప్రసాద్, గూడెపు వంశీకృష్ణ, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ పిట్టల రాజేష్, బత్తుల రాజేష్, అబ్బరవేణి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. హైకోర్టు న్యాయవాదులు కట్టంగూరి బుచ్చిబాబు,పొన్నం అశోక్ గౌడ్,దయానంద రావు,డీ.L.పందుల సహకారంతో హైకోర్టు న్యాయమూర్తిని కలుసుకున్నారు.

# శాశ్వత పరిష్కారానికి కృషి

### - కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన ప్రజలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం ఆయన హుజురాబాద్ లో కురిసిన భారీ వర్షాల వల్ల ముంపుకు గురైన బుడగ జంగాల కాలనీ, మామిండ్ల వాడ, జమ్మికుంట రోడ్డు, గాంధీనగర్, కాకతీయ కాలనీ తదితర ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసిన ప్రతిసారి హుజురాబాద్ పట్టణంలో వివిధ కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటికి పరిష్కారం చూపడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. తాత్కాలిక పరిష్కారం కాకుండా డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మార్చడం వల్ల దీనికి పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని కమిషనర్ సమ్మయ్య కు ఆయన సూచించారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం కావాలన్నా తాను కలెక్టర్ దృష్టికి సిఎం దృష్టికి తీసుకొని వెళ్తానని అన్నారు. వర్షాల వల్ల ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఉన్న సంబంధిత అధికారులు వెంటవెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, మోతె తిరుపతి, కాజీపేట శ్రీనివాస్, వేముల పుష్పలత, ఎర్ర రవీందర్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, గంట కిరణ్ రెడ్డి, ఖాలీద్ హుస్సేన్, చంద్రశేఖర్, ఉప్పు శ్రీనివాస్, తౌసిఫ్, అప్సర్, రియాజ్, సిరిపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో అధికారుల పర్యటన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలను శుక్రవారం హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు సందర్శించి పరిశీలించారు. ఆయన హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడ, బుడగ జంగాల కాలనీ, జమ్మికుంట రోడ్డు, పరిసర ప్రాంతాలను తహశీల్దార్ కే. కనుకయ్య, మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య లతో కలిసి సందర్శించి పరిశీలించి వర్షపు నీటి వల్ల ఇబ్బంది పడ్డ ప్రజలను ఆయన అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించాలని సూచించారు. గురువారం రాత్రి పలువురిని హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్ రెడ్డి, శేఖర్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు ముందడుగు అభివృద్ధి వైపు

### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్


**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళలు ముందడుగు వేసి అభివృద్ధిని సాధించవచ్చని మున్సిపల్ కమిషనర్ అన్నారు. శుక్రవారం జీవన జ్యోతి పట్టణ సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ పట్టణంలో మహిళలు తీసుకొనే లోన్ తో ఆర్థికంగా ఎదగాలని, జమ్మికుంట మున్సిపాలిటీ ప్లాస్టిక్ నిర్మూలనకు మహిళలు ముందడుగు వేస్తే సంపూర్ణంగా నిర్మూలించవచ్చని అన్నారు. మహిళ సంఘాలలో ఉన్న సంఘ సభ్యులకు జ్యూట్ బ్యాగ్స్ అందించామని, మహిళలు కూరగాయలకు, షాపింగ్ లకు వెళ్లినప్పుడు వాటినే ఉపయోగించాలని ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిర్మూలించాలని ఆయన సూచించారు. మహిళలు సంఘం నుండి తీసుకొనే లోన్ ఇప్పటి వరకు 20.00 లక్షలు మాత్రమేనని ఆది కోటి రూపాయల వరకు తీసుకోవాలని, మహిళలు ఆ లోన్‌తో ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి ఎదగాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంత్, జీవన జ్యోతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీత, సి. ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, టిఎల్ఫ్ ఆర్పి సరళతో పాటు సమాఖ్య అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సేవా పక్ష మండల కార్యశాల

**సూర్య, వీణవంక**



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా పక్ష మండల కార్యశాలను శుక్రవారం నిర్వహించడం జరిగింది. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరించి ఆరోజు నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ వైద్య శిబిరానికి మండలంలోని ప్రజలు అన్ని రకాల వైద్యం అందించబడునని, కాబట్టి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 25వ రోజు దీన్ దయాళ్ జీ జయంతి సందర్భంగా ప్రతి బూత్ లు అమ్మ పేరు మీద మొక్క నాటడం, స్థానిక సంస్థల ఎలక్షన్లు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం ప్రజలకు సేవా పక్షాన కార్యక్రమాలు చేస్తున్న మండల ప్రజలు స్థానిక నాయకులను గుర్తించి స్థానిక సంస్థల్లో వారికి పట్టాభిషేకం కట్టాలని సేవా పక్షం జిల్లా కన్వీనర్ ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, పుప్పాల రఘు, ముత్యాల రవీందర్, మరుమళ్ళ కొమురయ్య, ఆడిచర్ల రాజు, మడికొండ వెంకటేష్, లింగా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజేందర్ రెడ్డి, ఉడుత కుమార్, ఎల్లగౌడ్, వెంకటేశ్వర్లు, రమణా రాజు, నాగరాజు, అమృత ప్రభాకర్, అశోక్, రాజారామ్, పర్లపల్లి స్వామి, డాక్టర్ సమ్మన్న పాల్గొన్నారు.

# జిల్లా నాయకుని పుట్టినరోజు వేడుకలు.

## - ఘనంగా కొత్త శ్రీనివాస్ రెడ్డి 64వ పుట్టినరోజు వేడుకలు.

**సూర్య చిగురుమామిడి.**




చిగురుమామిడి మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి 64వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లుతూ, ప్రజాసేవలో ముందుకు సాగుతూ, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెసరి రాజేశం, రైసస మాజీ అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, మాజీ సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, జక్కుల రవి, బోయిని శ్రీనివాస్, సన్నీల వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు మిట్టపల్లి మల్లేశం, మెదబోయిన తిరుపతి, కత్తుల రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమండ్ల సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్వర్ పాషా, యూత్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి, నాయకులు శరభందరెడ్డి, నాగెల్లి రాజిరెడ్డి, ముక్కెర సదానందం,పిల్లి వేణు, చెరుకు సంజీవ్, చెప్యాల నారాయణరెడ్డి, సారంగం, శ్యామకూర సంపత్ రెడ్డి, కిష్టారెడ్డి, కంపా అశోక్, అప్పల ఐలయ్య, గీట్ల తిరుపతిరెడ్డి, బిల్లా చంద్రారెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తుల కుటుంబాలను పరామర్శించిన సిపిఐ నేత చాడ

### - అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్న చాడ

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో జీడి వసంత,బోయిని లలితలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా చాడ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలు వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మీకు ఎల్లప్పుడు అండగా ఉంటుందిని అధర్య పడవద్దని చాడవెంకటరెడ్డి ధైర్యం చెప్పారు. అనంతరం రేకుల షెడ్డులో నివసిస్తున్న కుటుంబాలను చూసి చలించి పోయిన చాడ,వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని,చాడ వెంకటరెడ్డితో ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని చాడ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెదలను గుర్తించి,ఎవరు పూరి గుడిసలల్లో జీవన కొనసాగిస్తున్నారో,ప్రభుత్వం సర్వే చేసి నిజమైన పెద వారికి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయినీ వల్లా బాయ్ పటేల్,సీపీఐ గ్రామ శాఖమాజీఅధ్యక్షుడు తమ్మిసెట్టి రవీందర్,పరిశయ్య,వెకట్ రాజయ్య,ఏరుకొండ రమేష్,జీడి మహేందర్,జీడి సంకీర్తన,జీడి నగేష్ మంజుల, జీడి సాయికుమార్ అధ్యా,ఆకారపు రాజు సంధ్య,సాన్విక,వెలుపులు సంపత్ కవిత,అభిలాష్,నక్క కొమురయ్య లచ్చవ్వ,తదితరులు ఉన్నారు.

## యూరియా కొరత లేకుండా అందజేయాలి బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

**ఎండపల్లి సూర్య**

ఎండపల్లి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రాజారాం పల్లి వివేకానంద కూడలి వద్ద రాష్ట్ర రహదారి పైన రైతులతో యూరియా కోసం రైతు మహాధర్నా నిర్వహించడం జరిగింది , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే రైతులకు సరిపడా యూరియా అందించాలని, రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం నిర్లక్ష్యం కారణంగానే రైతులకు యూరియా తిప్పలు వచ్చాయని వారు పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు ఎండపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రావు హన్మంతరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జిట్టవేణి రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల సాగర్ యాదవ్, బి ఎం ఎస్ మండల అధ్యక్షులు సిగిరి ఆనంద్,మండల ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం, ఆకుల మధుసూదన్, వ్యాల పున్నమిరెడ్డి, వేనంక మహేందర్, మండల ప్రధాన కార్యదర్శులు మేడిపల్లి రాజశేఖర్, మంచికట్ల రవి, మండల కార్యదర్శిలు మామిడిపల్లి రమేష్, పొన్నం కిరణ్, బీజేవైఎం మాజీ అధ్యక్షులు తిరుమల ప్రమోద్, వివిధ మోర్చాల మండల నాయకులు, శక్తికేంద్రం ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు



## పెద్దమ్మ తల్లి దేవాలయంలో కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ 30 వ శుక్రవారం అన్న ప్రసాద వితరణను రాజన్న సిరిసిల్ల జిల్లా మల్యాల గ్రామానికి చెందిన చింతం శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, వారి కోడలు సమన్విత చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ చింతం శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగిందని, పర్యావరణాన్ని రక్షించే దిశగా ఇక్కడ ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, డిస్పోజల్ గ్లాసులు గాని వాడకుండా మోదుగాకుల ఇస్తార్లలో భోజనం వడ్డిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలిపారు. అనంతరం గణేష్ కళాబృందం వారి ఆధ్వర్యంలో రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి సభ్యులు ధరిపెల్లి మురళి, కర్రె వెంకట నర్సయ్య (డీలర్), కర్రె సాయిలు (హోంగార్డు), మడ్డి రవీందర్, మోరె మహేష్, గోనెల మొండయ్య, రాయణవేణి సమ్మయ్య, రాయణవేణి సంపత్, గోనెల అఖిల్, గోనెల స్వరూప, రాయణవేణి మౌనిక, రాయణవేణి రజిత, గోనెల స్నేహ, రాయణవేణి రాజు, పూదరి రాజేష్, రాయణవేణి అనిల్, నిమ్మల జ్యోతి, రాయణవేణి మంజుల, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

మహమ్మద్ ప్రవక్త 1500 జన్మదిన వేడుకలను సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఉదయం జామే మజీద్ నుండి సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్ మిదుగా అంబేద్కర్ చౌక్ కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం జామే మజీద్ నుండి పెద్ద బజారు,పాత బస్టాండ్,గాంధీ చౌక్ మిదుగా హజ్రత్ సయ్యద్ షావలి వరకు కాలినడకన ర్యాలీగా వెళ్లారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఖీర్ ఫాతిహా చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ,ఎండి సలీం,ఎండి సత్తార్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని సమస్త మానవాళి శాంతి కోసం మహమ్మద్ ప్రవక్త తన ప్రవచనాలని బోధించాలని అన్నారు. కులమత బేధాలు లేకుండా అందరితో ప్రేమతో ఉండాలని తోచిన సహాయాన్ని తోటి వారికి అందించాలని మహమ్మద్ ప్రవక్త సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ యుసుఫ్,మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి రఫిక్,అధ్యక్షుడు సయ్యద్ సమద్,సాదిక్,జాంగిర్ , రియాజ్, ఫయాజ్, అంజాద్,షాదాబ్,చాంద్,వాజిద్, సలీం,సోను,అఫ్రోజ్,సమీర్,పట్టణ ముస్లిం సోదరు లు పాల్గొన్నారు.

## ఐకెపి సీసీ మృతి కుటుంబానికి డి ఆర్ డి ఓ పరామర్శ

**సూర్య పెగడపల్లి**



రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించిన సెర్ప్ డి.ఆర్.డి.ఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ కొత్తూరి రవికుమార్ కుటుంబాన్ని మండలంలోని నామాపూర్ గ్రామంలో శుక్రవారం జగిత్యాల జిల్లా డిఆర్డిఓ. రఘువరన్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ఆర్థిక సాయం 30 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ సునీత , డిపిఎం నారాయణ, రమేష్, ఏపీ ఎం రవివర్మ, ఏపీవో అనిల్ , సీసీలు తిరుపతి, స్వామి, శశికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి విశ్వకర్మ కిట్ల పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

**సూర్య,రాయికల్**



రాయికల్ తపాలా కార్యాలయం లో సబ్ పోస్ట్ మాస్టర్ రాజు చేతులమీదుగా బీజేపీ నాయకులు వివిధ గ్రామాల లబ్ధిదారులకు విశ్వకర్మ కిట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ కిట్ల పంపిణీ నిరుపేదలకు వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ మధు,బిజెపి ప్రధాన కార్యదర్శి కూనారపు భూమేష్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్,బొడుగం శ్రీకాంత్ రెడ్డి, సుంటిగీకర్ రాము,అందే శంకర్,చింతల అజయ్, గట్టుపెల్లి రవి,లబ్ధిదారులు శ్రీరాముల రవీందర్, ఉరుమల్ల ప్రసాద్,ఉప్పుల బ్రహ్మాచారి,సింహరాజు తిరుపతి,గన్నవరం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం


**సూర్య కరీంనగర్**



కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ, డిఎస్పీ కోత్వాల్ రమేష్ ఆదేశాల మేరకు శుక్రవారం కరీంనగర్‌లోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల, మంకమ్మ తోటలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 400 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సైబర్ క్రైమ్ సిబ్బంది ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ స్కామ్‌లు, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్, OTPమోసాలు, ఆధార్, పాన్ కార్డుల దుర్వినియోగం, APK ఫైల్ స్కామ్‌లు, ఫిషింగ్, సోషల్ మీడియా మోసాలు వంటి విభిన్న సైబర్ మోసాలపై విద్యార్థులకు వివరణాత్మకంగా తర్ఫీదు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ , సిబ్బంది వేణు, అరుణ్ , వసీం అక్రమ్, మాధవి పాల్గొన్నారు.. ఆల్ఫోర్స్ అకాడమీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ కోత్వాల్ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, ఇది 24 గంటలు అందుబాటులో ఉంటుందని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సైబర్ క్రైమ్ లాంటి అవగాహన కార్యక్రమం మీ ప్రాంతంలో కావాలనుకుంటే 8712665866 నంబర్‌కు కాల్ చేయవచ్చు లేదా నేరుగా కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ లలో భాగంగా ఈ నెల 15,16వ తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ దోస్త్ కోఆర్డినేటర్ చంద్రయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. బి ఏ ఇంగ్లీష్ మీడియం లో 3, బిఎస్సి ఫిజికల్ సైన్స్ లో 7, బిఎస్సి లైఫ్ సైన్స్ లో 6, బీకాం కంప్యూటర్ అప్లికేషన్ లో 5, బీఏ ఉర్దూ మీడియం లో 29 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి కలిగిన అర్హులైన విద్యార్థులు తగిన ధ్రువపత్రాలతో, 15వ తేదీన కళాశాల కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు.

# ఇకపై జరిగే బొగ్గు గనులు, ఇతర ఖనిజ గనుల వేలంపాటలో సింగరేణి పాల్గొంటుంది

**-వేలంపాటలో బొగ్గు బ్లాకులు సాధించకపోతే సింగరేణికి గడ్డుకాలం**
**-వేలం పాటలో సింగరేణి బొగ్గు గనులు పొందితే సింగరేణికి, రాష్ట్రానికి కూడా లాభదాయకమే**
**-సింగరేణి గ్లోబల్ పేరుతో అంతర్జాతీయంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం**
**-వ్యాపార విస్తరణ లో భాగంగా బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు సింగరేణి కి దక్కిన లైసెన్స్**
**-గ్రీన్ ఎనర్జీ దిశగా పెద్ద ఎత్తున ప్రాజెక్టులు -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

"ఇప్పటివరకు వేలంపాటలో పాల్గొనకపోవడం వల్ల సింగరేణి రెండు పెద్ద బొగ్గు బ్లాకుల తో పాటు 60 వేల కోట్ల రూపాయల రెవెన్యూ కోల్పోయింది. సింగరేణి వేలం పాటలో బ్లాకులు పొందాలని, అందుకు అనుమతించాలని కార్మిక సంఘాలు, సింగరేణి బోర్డు కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. సింగరేణి సంస్థలో పనిచేసే 40,000 మంది కార్మికుల, 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్తు, సింగరేణి మనుగడ దృష్ట్యా ఇకపై వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని నిర్ణయించామని" రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల భవిష్యత్తు, సంస్థ మనుగడను, రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇకపై కేంద్ర బొగ్గు శాఖ నిర్వహించే బొగ్గు గనుల వేలం పాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని, కొత్త బ్లాకులు సాధించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. హైదరాబాద్ లోని డా. బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రకటన చేశారు. గతంలో సింగరేణి ప్రాంతంలోని బొగ్గు బ్లాకులు మొత్తం సింగరేణికి సొంతమై ఉండేవని, కానీ సుప్రీంకోర్టు తీర్పు అనంతరం కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని బొగ్గు బ్లాకులను వేలంపాట మార్గం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు కేటాయించడం ప్రారంభించిందని అయితే పలు రకాల భ్రమలు, అపోహలు, భావోద్వేగాల కారణంగా సింగరేణిని ఈ వేలంపాటలో పాల్గొనకుండా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ వేలంపాటలో పాల్గొనకుండా ఉన్నందువల్ల సింగరేణి గనుల పక్కనే ఉన్న రెండు పెద్ద బ్లాకులు సత్తుపల్లి, కోయగూడెం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయని, తద్వారా సింగరేణికి రూ. 60 వేల కోట్ల రెవెన్యూ ను, రూ. 15 వేల కోట్ల లాభాలను కోల్పోయింది అన్నారు. ఇది చాలా ఘోర తప్పిదమని ఆయన విమర్శించారు. వేలంలో సింగరేణి పాల్గొనకపోతే అది ప్రైవేటు వ్యక్తులకు లాభం చేకూర్చుతుందని చెప్పారు. వేలంలో ప్రైవేటు వ్యక్తులకు బ్లాక్ లు దక్కినా



రాష్ట్రానికి రాయల్టీ వస్తుందని, అదే సింగరేణి వేలంలో గనులు దక్కించుకుంటే 40 వేల మంది ఉద్యోగులు, 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్ కు బాటలు వేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కి మనుగడ ఉంటుందన్నారు. వేలంలో కేంద్రానికి వచ్చే ఆదాయం ఉండదన్నారు. దేశంలోని ఇతర రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వ సంస్థలు బొగ్గు వేలంపాటలో పాల్గొని బ్లాకులు సాధిస్తున్నప్పుడు సింగరేణి కూడా పాల్గొంటే తప్పేమిటి? అన్నారు. పైగా వేలంలో బ్లాకులు పొందినందువల్ల సింగరేణి సంస్థకు అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ రూపం లో లాభం చేకూరనుందని అలాగే టాక్స్ ల రూపంలో కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుంది అన్నారు . సింగరేణిలో ప్రస్తుతం 38 గనులు ఉన్నాయని కానీ ఈ గనుల్లో బొగ్గు నిల్వలు తరిగిపోతూ ఉండటం వల్ల మరో ఐదేళ్లలో పది గనులు మూతపడనున్నాయని, తద్వారా ఎనిమిది వేల మంది ఉద్యోగులు అవసరానికి మించి ఉంటారన్నారు. వారి ఉద్యోగ భద్రత కోసం కొత్త గనులు అవసరమన్నారు. ప్రస్తుతం సింగరేణి 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తోందని కొత్త బ్లాకులు రానట్లయితే ఈ ఉత్పత్తి సగానికి పైగా పడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి సింగరేణి సంస్థ పై ఆధారపడి ఉన్న 40 వేల మంది కార్మికులు, పరోక్షంగా ఆధారపడి ఉన్న 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సింగరేణి సంస్థ మనుగడను కాపాడాలన్న ఉద్దేశంతో ఇకపై జరిగే ఏ వేలంపాటలో అయినా సరే సింగరేణి సంస్థ పాల్గొనే విధంగా అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

**"సింగరేణి గ్లోబల్ " పేరుతో అంతర్జాతీయంగా కీలక ఖనిజ రంగలోకి ప్రవేశం:-**

కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ గానే కాక సింగరేణి సంస్థ థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్, గ్రీన్ ఎనర్జీ రంగాలలో కూడా ప్రవేశిస్తుందని భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేరిట సోలార్, పంప్డ్ స్టోరేజి ప్లాంట్ల ఏర్పాటులో ముందుకు సాగుతోందన్నారు. ఇందుకోసం కన్సల్టెన్సీ ని కూడా నియమించుకుందన్నారు. నేడు దేశీయంగా కీలక ఖనిజాలకు ఎంతో డిమాండ్ ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం రంగం సిద్ధం చేసిందన్నారు. ప్రపంచంలో ఎక్కడెక్కడ కీలక ఖనిజాల ఉత్పత్తికి అవకాశం ఉందో పరిశీలించడం కోసం సింగరేణి సంస్థ ఒక ఏజెన్సీని కూడా నియమించుకుందని, ఆ ఏజెన్సీ ఇచ్చే లాభదాయక సూచనలను పరిగణనలోకి తీసుకొని "సింగరేణి గ్లోబల్" పేరుతో ప్రపంచంలోని పలు దేశాల్లో కీలక ఖనిజాల ఉత్పత్తిని సింగరేణి సంస్థ ప్రారంభించనుందని పేర్కొన్నారు.

**కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి అన్వేషణ కు సింగరేణి :-**

సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఇటీవల జరిగిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ లోని దేవదుర్గ్ ప్రాంతంలో బంగారం, రాగి అన్వేషణకు 37.75% రాయల్టీతో లైసెన్స్ సాధించిందని అన్వేషణ పనులు త్వరలో ప్రారంభిస్తుందన్నారు. అన్వేషణ తర్వాత ఆ ప్రాంతంలో ఎవరు ఆ గనులను చేపట్టిన సరే ఆ గనుల పూర్తి కాలం వరకు 37.75 రాయల్టీని సింగరేణికి చెల్లిస్తూ ఉంటారని, ఇది సింగరేణి కి ఆర్థికంగా ఎంతో తోడ్పాటు అందిస్తుందన్నారు. సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ.. సింగరేణి ప్రస్తుత గనులు, బొగ్గు ఉత్పత్తి, ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. సింగరేణి సంస్థలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే సామర్థ్యం, నైపుణ్యం కలిగిన కార్మికులు, అధికారులు ఉన్నారని అయితే బొగ్గు బ్లాకులు లేకపోవడం వల్ల ఇది సాధ్యం కావడం లేదని, ఇకపై వేలంపాటలో పాల్గొనటానికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలపడం వల్ల కొత్త బ్లాకులను సింగరేణి సంస్థ చేపట్టడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఇందుకు సింగరేణి సంస్థ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన తన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ నూతన జిల్లా కార్యవర్గ నియామకం

**- జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గీకురు రవీందర్**

**సూర్య, కరీంనగర్,**

కరీంనగర్ జిల్లా ముదిరాజ్ మహాసభ నూతన కార్యవర్గాన్ని జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గీకురు రవీందర్ నియామకం చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం సలహా మేరకు నియామకం చేసినట్లు గీకురు రవీందర్ తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా బండారి నరేందర్ ముదిరాజ్, జెట్టి బాలయ్య ముదిరాజ్ (కరీంనగర్), రాయిశెట్టి చంద్రయ్య ముదిరాజ్ (సైదాపూర్), చీకట్ల రాజశేఖర్ ముదిరాజ్ (చొప్పదండి), మామిడి వెంకటయ్య (తిమ్మాపూర్) లను, కార్యదర్శులుగా కుంభం మల్లయ్య ముదిరాజ్, పిట్టల మహేందర్ ముదిరాజ్, చొప్పరి తిరుపతి



ముదిరాజ్ లను, కోశాధికారిగా గుంటుక శంకర్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులుగా కొలకాని నరసయ్య ముదిరాజ్, ముఖ్య సలహాదారునిగా పిట్టల లింగయ్య ముదిరాజ్ లను నియామకం చేశారు. ఈ నియామకంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు ముదిరాజ్, యువత విభాగం అధ్యక్షులు రెడ్డి సురేష్ ముదిరాజు, జిల్లా అధ్యయన వేదిక అధ్యక్షులు బండారి భూమేష్ ముదిరాజ్ గార్లు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ న్ను ఢీ కొట్టిన కారు.... పలువురికి గాయాలు

**సూర్య బోధన్ రూరల్**



బోధన్-నాందేడ్ రహదారిపై సాలూర మండల కేంద్ర శివారులో ఓ కారు ప్రమాదానికి గురైంది. ఎడపల్లి నుంచి బీర్కూర్ వైపు వెళు న్న కారు అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న ఐదుగురు యువకు లకు స్వల్ప గాయాలు కాగా, మరో యువకుడికి చెయ్యి విరిగింది . ఈ ఘటనలో కారు, ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ స్తంభాలు ధ్వంసమయ్యాయి. సంఘ టనా స్థలానికి చేరుకున్న బోధన్ రూరల్ పోలీసులు దర్యాప్తు చేపడుతున్నా రు. గాయపడిన వారిని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయ పడిన వారు బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళుతున్నట్టుగా తెలుస్తుంది.

# జాగింగ్ చేసి ఇంటికి వెళ్తుండగా ఢీ కొన్న లారీ

**- ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు**
**-ఒకరికి సీరియస్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇద్దరు యువకులు రోజూ మాదిరి గానే జాగింగ్ కోసం బయలుదే రారు. జాగింగ్ పూర్తి చేసుకుని ఇంటికి తిరుగుముఖం పట్టారు. ఇంతలో వెనుక నుంచి వస్తున్న లారీ ఆ యువకులను ఒక్కసారిగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ యువ కులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన కామారెడ్డి జిల్లా రామేశ్వర్ పల్లి పరిధి 44వ నంబరు జాతీయ రహదారి నేషనల్ హైవే పై శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది.

**బాధిత యువకుల కథనం ప్రకారం..**

కామారెడ్డి మండలం శాబ్దిపూర్ రైట్ తండాకు చెందిన శివకుమార్ సోలార్ ప్లాంట్ లో పని చేస్తున్నాడు. రామేశ్వర్ పల్లి తండాకు చెందిన భదావత్ సంజీవ్ చదువుకుంటున్నాడు. ఇద్దరు కలిసి శుక్రవారం ఉదయం 5 గంటలకు జాగింగ్ కోసమని జాతీయ రహదరిపైకి వెళ్లారు. గంటన్నర తర్వాత జాగింగ్ పూర్తి చేసుకుని ఇంటికి తిరుగుముఖం పట్టారు. కాగా మేఘన దాబా సమీపంలో జాతీయ రహదారిపై వెనుక నుంచి వచ్చిన లారీ యువకులను ఢీకొట్టి వెళ్ళిపోయింది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలు కాగా.. వారిని జీజీహెచ్ కు తరలించారు. శివకుమార్ కు తీవ్ర గాయలయ్యాయి. సీరియస్గా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. సంజీవ్ కు జీజీహెచ్ లో చికిత్స కొనసాగుతోంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దళితున్ని దూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు

**సూర్య,లింగంపేట్**

దళితున్ని దూషించిన వ్యక్తి పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు శు క్రవారం లింగంపేట ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.లింగంపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన చత్రపతి శివాజీ యూత్ సభ్యుడైన కుమ్మరి దుర్గయ్య ఈ నెల 5 న గణపతి శోభ యాత్రలో అదే గ్రామానికి చెందిన పోతరాజు లక్ష్మణ్ ను కులం పేరుతో దూషించారు.పోతరాజు లక్ష్మణ్ కు చెందిన ఉత్సవ గణపతిని శివాజీ యూత్ కి చెందిన గణపతి కంటే ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రయత్నించగా గమనించిన కుమ్మరి దుర్గయ్య అడ్డుకొని కులం పేరుతో దూషించాడు. తక్కువ జాతి కులస్తులు గణపతి విగ్రహాలు ఏర్పాటు చేయవద్దని గణపతి శోభయాత్రలో ఉపయోగించు దారి తమ పంట్టా పొలం నుండి వెళ్తుందని ఈ రోడ్డు గుండా తక్కువ జాతి కులస్తులు నడవ వద్దన్నారని పోతరాజు లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించిన యునిసెఫ్ బృందం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని అటల్ టింక రింగ్ ల్యాబ్ ను శుక్రవారం యుని సెఫ్ మరియు విజ్ఞాన్ ఆశ్రమ్ బృంద సభ్యులు సందర్శించారు.ఈ సందర్భంగా ల్యాబ్ ల పనితీరు, ఉపాధ్యాయులు విద్యార్థుల వినియో గంపై అధ్యయనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు శ్రీనాథ్, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి, ఉపాధ్యాయులు తమ్మల రాజు, సరిత, యునిసెఫ్ కన్సల్టెంట్ ఉదయ,ధవన్,సుష్మిత,విజ్ఞాన్ ఆశ్రమ్ ప్రతినిధి పవన్ విద్యార్థులున్నారు